



నవతెలంగాణ

అనుదినం జనస్వరం

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

మంగళవారం 16 మే 2023

బావుపేట వాసికి నంది అవార్డు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని బావు పేట గ్రామానికి చెందిన మర్రి రవికుమార్‌కు బంగారు నంది అవార్డును జి సి యస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారికి ఇచ్చే, బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు 2023 బంగారు నంది అవార్డును మర్రి రవికుమార్ ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో సంస్థ ఛైర్మన్ వివిఎస్ శ్రీనివాస్ రాజు ,ఏసీపీ అసెంబ్లీ సెంట్రల్ జోన్ హైదరాబాద్ రామదాసు తేజవత్ ,ప్రముఖ నటి మైథిలి చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాట్ల రాముడు, ఎంపీటీసీ ఎలెగొటి ఇంద్రసేనా రెడ్డి, గ్రామస్తులు, మండల వాసులు రవికుమార్‌ను సోమవారం అభినందించారు.

గ్రామాల్లో ఏరులై పారుతున్న గుడుంబా..?

శాపంగా మారిన ఎక్సైజ్ స్టేషన్ తరలింపు

గిరిజన గ్రామల్లో తయారీ

మండల కేంద్రానికి చేరవేత

గుట్టుచప్పుడు కాకుండా బెల్లం విక్రయాలు

చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు !

గ్రామాల్లో సారా మహమ్మారి రాజ్యమేలు తుంది. సారా రహిత జిల్లాగా ములుగు జిల్లాను చేస్తామని అధికారులు, పాలకులు ఇచ్చిన హమీ ఇదే ప్రవాహంలో కొట్టుకు పాయింది. ఏజన్సీ గ్రామాల్లో సారా ఏరులైపారుతుంది. తగిన నిరోధక చర్యలు తీసుకోవడంలో ఏక్సైజ్ అధికారులు విఫల మయ్యారు.కల్తి సారా బారిన పడి మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి.

నవతెలంగాణ -వెంకటాపురం

ఏజన్సీలో గుడుంబా గుప్పు మంటుంది. ఏజెన్సీలో గుండుంబా వాసన గుప్పుమంటుంది. జిల్లాల విభజనలో భాగంగా వెంకటాపురం ఎక్సైజ్ స్టేషన్ ఇక్కడ నుంచి కాటారం తరలించారు..ఇక్కడ అధికారులు అందుబాటులో లేకపోవడం దాడులు నామమాత్రం కావడంతో గుడుంబా తయారికి అడ్డు అదుపు లేకుండా పోయింది.. ఒక పక్క



గుడుంబా రహిత జిల్లాగా చేయాలని పైఅధికారులు ప్రయాత్నిస్తున్న క్షేత్రస్థాయిలో అది అమలు కావడంలేదు..


గతంలో వరంగల్ , విజయవాడ నుంచి బెల్లం రవాణా జరిగేది. ఇప్పుడు సరిహద్దు రాష్ట్రం చత్తీస్‌ఘడ్ కు రవాణా సౌకర్యం మెరుగు కావడంతో పాటు బెల్లం అక్రమ రవాణా సులభంగా మారింది. ఛత్తీస్‌ఘడ్ నుంచి ఆటోలు, టాటా మ్యాజిక్‌లలో చత్తీస్‌ఘర్ నుంచి బెల్లం, పటిక అక్రమ రవాణా చేస్తు పాత్రాపురం, వీరభద్రవరం, బెస్తగుడెం గ్రామాలకు తరలిస్తూ అక్కడ నుంచి పల్లెలకు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. జాతీయ రహదారిపై నిత్యం పేరూరు, వాజేడు పోలీస్టేషన్‌ల పరిధిలో వాహనాల తనిఖీలు చేస్తున్న వాళ్ల కళ్లుగప్పి బెల్లం రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా జరుగుతుంది. గుడుంబా తయారీదారులు తయారు చేసి విక్రయానికి సిద్ధంగా వున్న గుడుంబాను క్యాన్‌లలో నింపి మండల కేంద్రంలోని పలుచోట్ల అమ్మకాలు జరిపే వారికి చెర వేస్తున్నారు. ఇంతక ముందులా వారు ఆటోలలో కాకుండా వారి యెక్క సోంత ద్విచక్రవాహనాలలో వెళ్ళి కావల్సినంత, వారానికి అమ్మకాలకు సరిపడ గుడుంబాను సాయత్రం పూట,లేదా నిర్మానుష్యంగా సమయాల్లో తెచ్చుకోని దానిని కవర్‌ల ప్యాకింగ్ చేసి గుడుంబా వ్యసనపరులకు అమ్మకాలు జరిపి సోమ్ము చేసుకుంటున్నారు.

కొరవడిన అధికారుల దాడులు,నిఘా :

ఇంత యదేచ్ఛగా ఇష్టారాజ్యంగా గుడుంబా అమ్మకాలు, బెల్లం అక్రమ రవాణా పై అధికారులు నిఘావేసి దాడులు నిర్వహించక పోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంతక ముందు కిరణా వ్యాపారుల అమ్మకాలు సంబందించి వాటిపై పోలీస్‌లు వ్యాపారస్తులతో సమావేశాలు ఎర్పాటు చేసి కౌన్సిలింగ్ ఇచ్చిన సందర్భాలు వున్నా ఇప్పుడు అవి ఏం లేకపోవడం. ఇప్పుడు చత్తీస్‌ఘడ్ నుంచి జరుగుతున్న అక్రమ బెల్లం , పటిక రవాణా పై నిఘా లేక పోవడం. మండలంలో విచ్చలవిడిగా బెల్లం అమ్మ కాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపడితే తప్పా అడ్డుకట్ట పడడదు అనేది జగమెరిగిన సత్యం. అధికారులు దాడులు తీవ్రతరం చేయాలని పలువురు కోరుతున్నారు.

జాడలేని సమావేశాలు..

సారా నియత్రనకు పమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించేలా సమావేశాలు ఏర్పాటు చేయాలని మండల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు చేసినప్పటికి ఆదిశగా మండల అధికారులు స్పందించక పోవడం విశేషం.



గుడుంబా స్థావరాలపై
పోలీసుల దాడులు

నవతెలంగాణ - వెంకటాపురం

మండల పరిధిలోని బెస్తగుడెం గ్రామంలో సారా తయారు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై కొప్పుల తిరు పతి ఆద్వర్యంలో పోలీసులు సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటు సారా తయారికి ఉపయోగిస్తున్న 200 కేజీల నల్ల బెల్లం, 5000 లీటర్ల బెల్లం ఊట , 30 ప్లాస్టిక్ డ్రమ్ములను స్వాదీనం చేసుకున్నారు. సారా తయారు చేస్తున్న 5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకునిఏటూరునాగారం ఏక్సైజ్ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

సత్వర పరిష్కారం చూపాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి ఇల్లందు క్లబ్ హౌస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 30 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

వైకుంఠధామం నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం ములుగు కేంద్రంలో వైకుంఠధామం నిర్మాణ పనులు జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. వైకుంఠధామానికి రోడ్డు నిర్మాణాలు సజావుగా ఉండాలని సూచించారు. తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, సర్పంచ్ బండారు నిర్మల హరినాథ్, కార్యదర్శి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మరింత చేరువయ్యేలా పని చేయాలి : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేసే విధంగా పోలీసు అధికారులు, సిబ్బంది పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పి జె సురేందర్ రెడ్డి అన్నారు. ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 17 మంది ఫిర్యాదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. పోలిస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి, ఫిర్యాదులు స్వీకరించి, సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని ఎస్పి పేర్కొన్నారు.

ఆధారాలతో వస్తే తప్పక న్యాయం చేస్తా : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ - ములుగు

ఆధారాలతో వస్తే తప్పక న్యాయం చేస్తానని,స్థానిక పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరగకపోతే తనను సంప్రదించాలని జిల్లా ఎస్పి గౌస్ ఆలం అన్నారు. సోమవారం ఎస్పి కార్యాలయంలో నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలం సామాన్య ప్రజలకు మరింత చేరువ అయ్యేలా తన కార్యాలయంలో ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తున్నారు. ప్రజల ఫిర్యాదులు తనకు నేరుగా చేరే విధంగా కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు, చరవాణి ద్వారా ఫిర్యాదుల స్వీకరణ వంటి కార్యక్రమాలను చేపట్టారు. వాస్తవాల పరిశీలనలో న్యాయం ఉంటే తక్షణ న్యాయం వంటి చర్యలను చేపడుతున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో న్యాయం జరగకుంటే తనను నేరుగా సంప్రదించవచ్చునని , ఫిర్యాదులో న్యాయం ఉంటే సరైన ఆధారాలతో తన వద్దకు వస్తే తప్పక న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని ఎస్పీ హామీ ఇచ్చారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలంలొని మీనాజిపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెల్మారెడ్డి అనిల్‌రెడ్డి ప్రారంభించారు. సోమవారం హనుమాన్ రైతు పొదుపు పరపతి మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం ఎంఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మీనాజిపేట గ్రామ శాఖ అధ్యక్షులు ముడెత్తుల రవిందర్, కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ జయలక్ష్మి, మండల యూత్ ఉపాధ్యక్షులు మోరపల్లి సతీష్‌రెడ్డి, సీనియర్ నాయకులు బండి పోచయ్య నాయకులు, రైతులు, హమాలి కార్మికులు పాల్గొన్నారు.

సీఎం రిలీప్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని వల్లెంకుంట,కొండంపేట గ్రామాలకు చెందిన యదండ్ల రాజయ్య రూ.40వేలు,పోటు రమేష్ లకు రూ.13,500 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, నాయకులు వాల యాదగిరి రావు, కో-ఆప్షన్ సభ్యులు అయిబ్ ఖాన్, కొండంపేట సర్పంచ్ అడ్దూరి కుమారస్వామి, వల్లెంకుంట ఉపసర్పంచ్ వేముల శ్రీశైలం, గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టయ్య వేల్పుల లచ్చన్న నాయకులు యదండ్ల రామన్నకొడిశాల మల్లేష్,గడ్డం ముత్తయ్య పాల్గొన్నారు.

పెద్దంపేట జీపీని డీపీఓ తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామపంచాయతీని సోమవారం డివిజనల్ పంచాయతీ అధికారిసుధీర్ కుమార్ తనిఖీ చేశారు. గ్రామపంచాయతీలో జరుగుతున్న అభివద్ధి పనుల గురించి గురించి అడి తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచ్ కురుసం సత్యసాగర్ గ్రామ కార్యదర్శి బి సజన్ సిబ్బంది ఉన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం : ఎమ్మెల్యే

నవతెలగాణ - ములుగు



భూపాల పల్లి మండలం గుర్రంపేట గ్రామంలో సమ్మక్క సారలమ్మ యూత్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయాన్నరు. ఆటలతో పాటు చదువుల్లో రాణించి యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పర్చుకోవాలని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అన్నారు. టోర్న మెంట్ లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, కొండూరు రమేష్, కుమ్మరి సారయ్యమమిండ్ల రాజు,తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరు శ్రీకాంత్

నవతెలంగాణ-గణపురం

మే 26, 27,28న హైదరాబాద్ నగరంలో జరిగే డివైఎఫ్ఐ జాతీయ కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ తెలిపారు. సోమవారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో జిల్లా అధ్యక్షులు పసుల వినయ్ అధ్యక్షతన జరిగిన ఆలిండియా కమిటీ సమావేశాల కరపత్రాలను ఆవిష్కరించి వారు మాట్లాడారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం హైదరాబాద్ ఎస్వీకేలో ఈనెల 26న నేషనల్ సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి వెయ్యి మందికి పైగా, డివైఎఫ్ఐ ఆల్ ఇండియా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఎంఏ రహీం హాజరవుతున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 500 మంది పాల్గొంటారని తెలిపారు. బిజెపి అనుసరిస్తున్న విధానాల పై చర్చించి, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం కార్యక్రమాలు రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు హకీమ్, ప్రవీణ్, కవిత, రజిత, స్రవంతి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ చదువు భవిష్యత్తుకు బాటలు : ఎంపీపీ

నవతెలంగాణ-చిట్యాల



చదువు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని చదువుతో ఏదైనా సాధించవచ్చు అని ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సువిద్య డిగ్రీ కళాశాలలో ఘనంగా డిగ్రీ విద్యార్థుల వీడు కోలు సమావేశం కళాశాల ప్రిన్సిపాల్ కందికొండ రాజు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఎంపీపీ హాజరై మాట్లాడుతూ రాబోయే తరానికి కళాశాలలో చదువుకున్న విద్యార్థులు దిక్సూచిగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శాఖాన్, ఎంపిటిసిలు కట్కూరి పద్మ నరేందర్, దబ్బేట అనిల్,వానివిద్యనికేతాన్ స్కూల్ కరెస్పాండంట్ సంపత్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలి

కలెక్టర్ కార్యాలయం ముందు ప్రజాసంఘాల జేఏసీ నిరసన

నవతెలంగాణ- ములుగు



అర్హులకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించి అదనపు కలెక్టర్ గణేష్ అధికారి కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూములు అసం పూర్తిగా ఉన్నాయనీ, డబుల్ బెడ్ రూములు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల్లో డబల్ బెడ్ రూములు పూర్తిచేయాలని, అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రక్క ప్రాంతమైన భూపాల్ పల్లి జిల్లాలో మొదటి విడత డబుల్ బెడ్ రూములు పూర్తి అయినవని, రెండవ విడత కూడా పూర్తి కావస్తున్నదని కానీ ఇక్కడ ములుగు జిల్లాలో మొదటి విడతే పూర్తి కావడం లేదని, ఎందుకు ఇంత నిర్లక్ష్యం ఈ 95 డబుల్ బెడ్ రూములు వెంటనే పూర్తి చేసి అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని అన్నారు. రెండవ విడుతలో 500 ఇండ్లు మంజూరు చేయాలని ముంజల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొలుగోజు రత్న, గద్దల లక్ష్మి, ఝాన్సీ, తదితర మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

'వేతనాలు పెంచుతూ గెజిట్ విడుదల చేయాలి'

నవతెలంగాణ - ములుగు



ప్రభుత్వ కార్యాలయాలు, గిరిజన హాస్టల్ లలో పని చేస్తున్న డైలీ వెజ్ కార్మికులకు ఏజెన్సీ అలవెన్స్ కలిపి వేతనాలు పెంచుతూ ఎస్ఎంఆర్ వెజెస్ జిల్లా కలెక్టర్ గెజిట్ విడుదల చేయాలనీ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్, జిల్లా కార్మిక అధికారిని ఎం వినోదకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ దినసరి వేతన కార్మికుల కు సంవత్సరానికి ఒక్కసారి రోజు కూలి(వేతనాలు) పెంచాల్సి ఉండగా 2018 నుండి జిల్లాలు విడిపోవడం వలన పెంచలేదని అన్నారు. ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతం కాబట్టి ఏజెన్సీ అలవెన్స్ కూడా కలిపి వేతనాలు పెంచాలని కలెక్టర్ ను అయన కోరారు. 2018 నుండి వేతనాలు పెంచకపోవడం వలన కార్మికులు వేలల్లో వేతనం నష్టపోవాల్సి వచ్చిందని అన్నారు. వీలైనంత త్వరగా గెజిట్ విడుదల చేయాలనీ ఆయన అధికారులను కోరారు. ఈ విషయం పై అధికారులు స్పందిస్తూ గెజిట్ విడుదల కు వెంటనే ఫైల్ ప్రాసెస్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో సారిబాబు, సతీష్, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి సీఎం కప్

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగానణ-భూపాలపల్లి



యువత యువకుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి సీఎం కప్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం వేసవి కాలంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడలను గండ్ర వెంకట రమణా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ, మనలోని క్రీడా నైపుణ్యం వెలికితీసేందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను మన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమన్నారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు తమలోని క్రీడా నైపుణ్యంతో జిల్లా,రాష్ట్ర స్థాయిలో రాణించి భూపాలపల్లి గడ్డ క్రీడాకారులకు అడ్డ అనే పదానికి సార్ధకత చేకూర్చాలని కోరారు. ప్రభుత్వం తరుపున కోచ్‌లకి టీషర్ట్,ప్యాంట్ అందిస్తున్న సందర్భంలో జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు టీషర్ట్, ప్యాంట్‌లను అందిస్తామని తెలిపారు. క్రీడాకారులకు సాయంత్రం పండ్లు, పాలు, స్నాక్స్ ఇవ్వాలని ఇందుకు పోలీస్ శాఖ బాధ్యత తీసుకోవాలని డీఎస్పీ, సీఐ కోరారు. ఎండలు విపరీతంగా ఉన్నందున సరైన సౌకర్యాలు కలిపించాలని నిర్వాహకులను,అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధి, జెడ్పి వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కొత్త హరిబాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, ఎంపీపీ మండల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, జిల్లా, మండల, పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, అధికారులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు

అట్టహాసంగా సీఎం కప్ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ- కాటారం

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని యువత క్రీడల వైపు దష్టి సారించాలని భూపాలపల్లి జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని, ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల ఆవరణలో సోమవారం సీఎం కప్ క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. యువత గ్రామీణ క్రీడల్లో ఉన్న నైపుణ్యతను గుర్తించేందుకు సీఎం కప్-2023 టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనాలని సూచించారు. మండల స్థాయిలో గెలుపొందిన వాలీబాల్, కోకో, కబడ్డీ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ జట్టుకు రూ.3000, ద్వితీయ స్థానం పొందిన జట్టుకు రూ. 2000 తాను ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఎంపీపీ సమ్మయ్య మాట్లాడుతూ మండల స్థాయిలో పోటీలలో పాల్గొన్న జట్లకు ప్రైజ్ మనీ లేకపోవడం క్రీడాకారులలో అసంతృప్తి ఉందని అన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం ప్రైజ్ మనీని ప్రకటించినప్పటికీ జిల్లా మండల స్థాయిలో విస్మరించడం సరికాదన్నారు. వేసవి కావడంతో ఉపాధి హామీ పనికి వెళ్తూ పోటీలలో పాల్గొనడం లేదని క్రీడాకారులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాతల సహాయంతో క్రీడాకారులకు టీ షర్టు, టోపీలు, క్రీడా సామాగ్రి, బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. కాటారం ఎస్సై 2 తమాషా రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సంజీవరావు, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీటీసీలు తోట జనార్ధన్, జాడి మహేశ్వరి రమేష్, మహేష్ రవీందర్‌రావు, సర్పంచ్ రఘువీర్, ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, పిఈటిలు రమేష్, చందు, శ్రీధర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

గణపురం : సీఎం కప్ క్రీడలను సోమవారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డిఆర్‌డిఓ పిడి పురుషోత్తం ప్రారంభించారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా నైపుణ్యంతో మండల జిల్లా,రాష్ట్ర స్థాయిలో రాణించాలన్నారు. ఎండలు విపరీతంగా ఉన్నందున ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు ఆటలు ఆడాలన్నారు. వైస్ ఎంపీపీ అశోక్ ఎంపీటీసీ మోట పోతుల శివశంకర్‌గౌడ్, ఎంపీడీవో అరుంధతి, పంచాయతీ కార్యదర్శి విజేందర్ పాల్గొన్నారు.

మల్హర్‌రావు : సీఎం కప్ 2023 క్రీడా పోటీలను మండల కేంద్రమైన తాడిచెర్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపిడిఓ నరసింహమూర్తి, ఎంపిటిసి రావుల కల్పన మొగిలి, కొయ్యుర్ ఎస్ఐ నరేష్ సోమవారం ప్రారబించారు. క్రీడలు మానసిక నైపుణ్యానికి దోహదపడుతాయని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తిని చాటాలని అన్నారు. కో ఆప్షన్ ఆయూబ్‌ఖాన్, రాంప్రసాద్, యువత పాల్గొన్నారు.

గోవిందరావుపేట : తెలంగాణ గ్రామీణ క్రీడాకారులు ప్రతిభ కనబరచాలని సీఎం కప్ క్రీడల మండల చైర్మన్ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సీఎం కప్ తెలంగాణ క్రీడా సంభూరాలను ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. సీఎం కప్ క్రీడలను ఉపయోగించుకొని జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించి కప్ తీసుకురావాలని ఆకాంక్షించారు. వ్యవసాయంతో పాటు క్రీడలు కూడా అవసరమేనని యువత గుర్తించాలని అన్నారు. మొదటిరోజు కబడ్డీ వాలీబాల్ క్రీడలలో కబడ్డీ నుండి 11 టీంలు వాలీబాల్ నుండి పది టీములు పాల్గొన్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఓ నాగ పద్మజ, తాసిల్దార్ అల్లం రాజకుమార్, ఎస్సై సిహెచ్ కరుణాకర్ రావు, ఎంఈఓ గొంది దివాకర్, ఎంపీఓ సాజిదా బేగం, సర్పంచులు ఎంపీటీసీలు పీఈటీలు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివద్ధికి కషి చేస్తుందని ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, జెడ్పిటిసి జోరుక సదయ్య అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో సీఎం కప్ మండలస్థాయి క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని, జిల్లా స్థాయిలో ప్రతిభ చూపితే రాష్ట్ర స్థాయిలో అవకాశం కల్పిస్తారని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్పెషల్ ఆఫీసర్ సునీత, ఎంపిడిఓ కష్ణవేణి, ఎస్సై శ్రీధర్, స్థానిక సర్పంచ్ ధర్మారావు, పిఎసిఎస్ చైర్మన్ నరసింగరావు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : మండలంలోని కమలాపురం ఆర్ఎంసీ పాఠశాలలో సోమవారం సీఎం కప్ క్రీడలను మండల అధికారులు ప్రారంబించారు. ఎంపీడీఓ పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభమైన సీఎం కప్ క్రీడల ప్రారంబోత్సవానికి మండల ప్రత్యేక అధికారి తుల రవి, తహసీల్దార్ వై.శ్రీనివాసులు, ఎస్సై తాహెర్ బాబా, డిప్యూటీ తహసీల్దార్ జె మల్లేశ్వరరావు హాజరై క్రీడలను ప్రారంభించారు. క్రీడల్లో బాగంగా మొదటి రోజు వాలిబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో కొత్త చీపురుదుబ్బ, నర్సాపూర్ బోరు, చెరుపల్లి, చుంచుపల్లి గ్రామాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన సుమారు వంద మంది క్రీడాకారులు మొదటి రోజు పాల్గొన్నట్లు తెలిపారు.

నైపుణ్యం వెలికితీసేందుకే...

చిట్యాల : క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీయడానికే సీఎం కేసీఆర్ కప్ క్రీడా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి జెడ్పిటిసి సాగర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీఎం కప్ 2023 మండల స్థాయి క్రీడలు జెడ్పీహెచ్ఎస్, పిఎసిఎస్ ప్రాంగణంలో ప్రారంభించారు. మండల జిల్లా రాష్ట్రస్థాయిలో తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాణించాలని కోరారు. మండలస్థాయి క్రీడలను క్రీడాకారులు సద్వినియం చేసుకునేలా సర్పంచులు ఎంపీటీసీలు చొరవ చూపాలన్నారు. ఎంపీడీవో రామయ్య, ఎస్సై షాఖాన్ పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పూర్ణచందర్రావు కోఆప్షన్ మెంబర్ ఎండి రాజ మహ్మద్ ఎంపీటీసీ పద్మా నరేందర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.














ఉత్పత్తి ఉత్పాదకతపై డైరెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ- కోల్ బెల్ట్

సింగరేణి అన్ని ఏరియాల జీఎంలతో సోమవారం ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై డైరెక్టర్లు ఎస్‌వి కే శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి వెంకటేశ్వర్ రెడ్డి (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించినట్లు ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారం తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఆటంకం కాకుండా తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిఎంలకు దిశా నిర్దేశం చేశారు. ప్రమాదాల నివారణకు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ను అమలు చేస్తూ ప్రమాద రహిత బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని సూచించారు. ఏరియా జిఎం బళ్లారి శ్రీనివాసరావు, ఎస్ఓటు జీఎం వెంకటయ్య, డీజీఎం (క్వాలిటీ) కవింద్ర, ఏజీఎంలు ఎస్ రామలింగం, ఎస్ జోతి, కేటీకే వన్ గ్రూపు ఏజెంట్ ఎస్‌వి రావు, కేటికే ఓసి టు ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్రాంరెడ్డి, కేటికే ఓసి త్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డీఎంఏఫ్‌టీ నిధులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-మహాదేవపూర్



మారుమూల అటవీ మండలం మహాదేవపూర్ అబివృద్ధి కోసం డిఎంఎఫ్‌టీ నిధులు మంజూరు చేయాలని మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం లో ఏకగ్రీవంగా తీర్మానించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బీ.రాణీబాయి రామారావు అధ్యక్షతన సోమవారం మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. నూతనంగా నిర్మించిన మండల పరిషత్ కార్యాలయం నూతన భవన ప్రారంభోత్సవానికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులను ఆహ్వానించాలని, నూతన భవనంలో అవసరమైన సామాగ్రిని కొనుగోలు చేయాలని తీర్మానం చేశారు. కుదురుపల్లి గ్రామంలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని వెంటనే త్రాగునీటి సమస్య పరిష్కారం చేయాలని ఎంపీటీసీ చల్ల రమణ తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. 24 గంటల్లోగా నీటి సమస్య పరిష్కారం చేస్తామని అర్ డబ్ల్యు ఎస్ ఎఈ వినయ్ హామీ ఇచ్చారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో బెగులూరు, సూరారం, రాపల్లికోట ల్లో గ్రామ పంచాయితీ భవనాలు నిర్మాణం చేయాలని తీర్మానం చేశారు. ధరణి సమస్యలు త్వరగా పరిస్కరించి రైతులకు మేలు చేయాలని ఎంపీటీసీ సభులు కోరగా ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించి కొత్త దరఖాస్తులను స్వీకరిస్తామని తహాసిల్దార్ మాధవి అన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ అరుణ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పుష్పాలత లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ లు జయశ్రీ భక్కన్న, చల్ల రమణ తిరుపతి రెడ్డి, అకుతోట సుధాకర్, మంచినీళ్ళ దుర్గయ్య, సర్పంచ్ లు పద్మ రవీందర్ రెడ్డి, మల్లయ్య, లక్ష్మి సమ్మయ్య, రాజక్కా సమ్మయ్య, మల్లమ్మ, ఎంపిడిఓ రవీంద్రనాథ్, తహాసిల్దార్ మాధవి, ఏపీఓ రమేష్, ఏఓ ప్రభావతి, సిడిపిఓ రాధిక, ఏఈలు రవీందర్, వినయ్, కళ్యాణ్, ఏపీఎం రవీందర్, పశువైద్యులు మల్లేశం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులను ప్రోత్సహించేందుకే..

జడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి, ఎంపీపీ వాణిశ్రీ

నవతెలంగాణ -తాడ్వాయి



ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ టోర్నీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ములుగు జడ్పి వైస్ చైర్మన్ నాగ జ్యోతి, ఎంపీపీ గొంది వాణిశ్రీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో స్థానిక తాసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ అధ్యక్షతన సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 16 వాలీబాల్ టీములు రాగా, వాలీబాల్ ఆటలు ముగిశాయి. ప్రథమ బహుమతి గెలుపొందిన వాలీబాల్ అంకంపల్లి టీం కు, ద్వితీయ బహుమతి నర్సాపూర్(పిఎ) టీం క్రీడాకారులకు బహుమతులు కూడా అందజేశారు. నేటి నుంచి 31 వరకు మండల జిల్లా రాష్ట్రాల్లో ఈ టోర్నీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 15 - 36 ఏళ్లలోపు వారు పాల్గొనేందుకు నిర్ణయించారన్నారు. ఎంఈఓ యాప సాంబయ్య, ఎంపీఓ శ్రీకాంత్, బీఆర్ఎస్ ఎండల అధ్యక్షులు మల్లయ్య, సర్పంచ్ జాజ చంద్రం, నాయకులు పులుసం పురుషోత్తం, ఎంపిటిసి నాలి సుమలత రమేష్, మాజీ మండలాధ్యక్షుడు రమేష్, ఫిజికల్ డైరెక్టర్ (పీడీ)లు మదన్మోహన్ గడ్డం లక్ష్మీనారాయణ, తోలెం సమ్మయ్య, మంకిడి స్వామి, సునీత, పుష్పలత, సతీష్, మున్వర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం కప్ -2023 క్రీడా పోటీలు ప్రారంభం

హాజరైన సెంట్రల్ జోన్ డిసిపి ఎం ఏ బారి , ఏసిపి శ్రీనివాస్

నవతెలంగాణ-వేలేరు



తెలంగాణ క్రీడా సంబరాలు, సిఎం కప్ -2023లో భాగంగా ఈ నెల 15 నుండి 17 వరకు మండల కేంద్రం వేలేరులో మండలస్థాయి క్రీడా పోటీలు ఎంపిడిఓ, క్రీడా పోటీల కన్వీనర్ జవహర్ రెడ్డి, ఎంపిపి సమ్మిరెడ్డి, జెడ్పిటీసి చాడ సరిత, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వేలేరు సర్పంచ్ కాయిత మాధవ రెడ్డి సోమవారం గురుకుల పాటశాలలో ప్రారంభించారు. సెంట్రల్ జోన్ డిసిపి ఎం ఏ బారి, ఏసిపి శ్రీనివాస్, సిఐ ఒంటేరు రమేష్, ఎస్సై డి హరిత హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక వికాసానికి దోహద పడతాయని, క్రీడాకారుల ప్రోత్సాహానికి, పోటీల నిర్వాహణ, సదుపాయాలకు తమ సహకారం ఉంటుందని తెలిపారు. పీచర సర్పంచ్ మేక రవిందర్, వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుసేన్, ఎంపిఓ విమల, గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ ఆర్ అజయ్ కుమార్, పిడి శ్యామ్ సుందర్, పిఈటిలు శైలేందర్ సింగ్, రాజ్ కుమార్, సుమలత, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను ఆదరించాలి : సెంట్రల్ జోన్ డీసీపీ

నవతెలంగాణ-భీమదేవరపల్లి



గ్రామీణ క్రీడలను ఆదరించాలని సెంట్రల్ జోన్ డిసిపి భారీ అన్నారు మండల కేంద్రం భీమదేవరపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో సీఎం కప్ 2023 ఆటలను ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. మానసిక ప్రశాంతత, మానసికోల్లాసం కోసం క్రీడలు అవసరమని అన్నారు. ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జడ్పిటిసి వంగ రవి కాజీపేట ఏసిపి శ్రీనివాస్ తాసిల్దార్ హరికష్ణ ఎంపీడీవో భాస్కర్ ఎస్సై మహేందర్ ఎంపీటీసీ రమాదేవి కో ఆప్షన్ సభ్యులు షరీ పొద్దీన్ ఉప సర్పంచ్ పోలు రమేష్ పీఈటీలు పాల్గొన్నారు

ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-దామెర



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సోమవారం నుండి మూడు రోజులపాటు నిర్వహించ తల పెట్టిన సీఎం కప్ క్రీడా పోటీలను దామెర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానంలో ఎంపీపీ కాగితాల శంకర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అండర్ 15-36 ఏండ్ల లోపు వారందరూ మండలంలోని అన్ని గ్రామాల నుండి పాల్గొన వచ్చని అన్నారు. వాలీబాల్, కోకో, కబడ్డీ లాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన వారికి జిల్లా స్థాయికి జిల్లా స్థాయిలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయికి పంపిస్తారని తెలిపారు. క్రీడలను స్పూర్తిగా తీసుకొని గెలవాలని క్రీడాకారుల కు సూచించారు. వైసీపీ జాకీర్ అలీ,ఎమ్మార్వో రియాజుద్దీన్ ,ఎస్సై బి రాజేందర్ ,మండల దళిత బంధు చైర్మన్ గరిగే కష్ణమూర్తి, శంకర్,ఎంపీటీసీ పోలం కపాకర్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.

సీఎం కప్ మండలస్థాయి పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూర్



సీఎం కప్ మండల స్థాయి పోటీలను ఎంపీపీ మార్క సుమలత సోమవారం ఆత్మకూర్ లోని జిల్లా పరిషత్ స్కూల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ యువతకు క్రీడలపై ఆసక్తి కలిగించి,నైపుణ్యమైన క్రీడాకారులను వెలికితీయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ పోటీలు నిర్వహిస్తున్నదన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల్లో ఉదయం, సాయంత్రం యువత ఆటలు ఆడేందుకు ప్రజా ప్రతినిధులు ప్రోత్సహించాలన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, అథ్లెటిక్స్ నాలుగు అంశాల్లో క్రీడలు నిర్వహించనున్నారు. సీఐ బండారి కుమార్, జడ్పీటీసీ రాధికా రాజు, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ చేతన్ రెడ్డి, ఎస్ఐ ప్రసాద్, పిడి గ్రేసమ్మ, పిఇటిలు శ్రీధర్,కిషన్ పంచాయతీ కార్యదర్శులు యాదగిరి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.హౌసెబూజుర్గ్ , నీరుకుళ్ల, ఆత్మకూర్, గూడెప్పాడ్, పెద్దపూర్ గ్రామాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు.



పంట నష్టపరిహారం ఇవ్వాలి : తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణ - ఐనవోలు

ఈమధ్య కురిసిన వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి పర్వతాలు (ములకల గూడెం సర్పంచ్) డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రైతు సంఘం ఏఐకేస్ మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్‌కు అందించడం జరిగింది. ఈ సందర్బంగా బండి పర్వతాలు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాలకు వరి మొక్కజొన్న ఇతర పంటలు నష్టపోయి రైతులకు తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేల రూపాయల చొప్పున ఇస్తామని చెప్పి ఇప్పటివరకు మండ లంలో ఏ ఒక్క రైతుకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. కేవలం పత్రిక ప్రకటనకే పరిమితం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘము మండల అధ్యక్ష కార్యదర్శులు మడిగే నాగరాజు, మేకరి మోహన్ రావు మాట్లా డుతూ మండలంలోని రైతులు భూముల పట్టాల కోసం సాదా బాయి నామాలు దరఖాస్తు చేసుకొని ఏళ్ల గడుస్తున్నా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ధరణి పేరుతో పట్టాలు కాక రైతులు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. పట్టా భూములను ప్రభుత్వం అసైన్డ్ చేసి బ్లాక్ చేస్తున్నారని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రైతు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుం టే రైతులను సమీకరించి ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొంకాల నారాయణ రెడ్డి, కొంకాల కవిత రెడ్డి, కొనకటి శంకర్ రెడ్డి, ఎద్దురి ఐలయ్య, అమరగొండ జైపాల్, రవి, మహేందర్, మోహన్రావు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ

నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ క్రీడా సంబరాలు సిఎం కప్ -2023 లో భాగంగా ఈ నెల 15 నుండి 17 వరకు మండల కేంద్రం వేలేరులో మండల స్థాయి క్రీడా పోటీలు ఎంపిడిఓ, క్రీడా పోటీల కన్వీనర్ జవహర్ రెడ్డి, ఎంపిపి సమ్మిరెడ్డి, జెడ్పిటీసి చాడ సరిత, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వేలేరు సర్పంచ్ కాయిత మాధవ రెడ్డి సోమవారం గురుకుల పాటశాలలో ప్రారంభించారు. శ్రీకాంత్ వెటర్నరీ, మెడికల్, జనరల్ స్టోర్ ప్రోపరేటర్ ఇట్టబోయిన శ్రీకాంత్ ముదిరాజ్ క్రీడాకారులకు 13 టి షర్టులు వితరణ చేసారు. సెంట్రల్ జోన్ డిసిపి ఎం ఏ బారి, ఏసిపి శ్రీనివాస్, సిఐ ఒంటేరు రమేష్, ఎస్సై డి హరిత, స్థానిక ప్రజా ప్రతినిధుల చేతులమీదుగా టీషర్టులు పంపిణీ చేసారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-సుబేదారి



జిల్లాలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకు సంబంధించిన సమావేశం సోమవారం కలెక్టేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్కుర్తి, ధర్మసాగర్,కాజీపేట, హసన్ పర్తి, హనుమకొండ మండలాల పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షించాలన్నారు.ఇప్పటి వరకూ ఎంత భూమీ ప్రభుత్వ అవసరాలకు ఉప యోగించారు, ఇంకా ఎంత అవసరం ఉందో కాకతీయ పట్టణ అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ల్యాండ్ పుల్లింగ్ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలనీ ఆమె ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కాకతీయ పట్టణ అభివద్ధి సంస్థ అనుమతి లేకుండా మైనింగ్ లీజులు, వెంచర్స్, లే - అవుట్లు, తదితర అంశాలపై పక్కా ప్రణాళిక ప్రకారం అధికారులు పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ వాసు చంద్ర, తాహసిల్దార్ లు రాజ్ కుమార్, కిరణ్ కుమార్, నాగేశ్వర్ రావు, రజిని, పాల్గొన్నారు.

మధ్య దళారీ వ్యవస్థ నిర్మూలనకే కొనుగోలు కేంద్రాలు

వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

నవతెలంగాణ- శాయంపేట



రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మధ్య దళారులకు విక్రయించకుండా, ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పంటకు మద్దతు ధర చెల్లిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని నేరేడు పల్లి, మైలారం, తహరాపూర్ గ్రామాలలో పిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పెద్దకోడెపాక, పత్తిపాక, ప్రగతి సింగారం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీట వేస్తుందని, సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి నిరంతరం పాటుపడుతూ రైతుబంధు, రైతు బీమా, ఇన్పుట్ సబ్సిడీ, ఉచిత కరెంటు, రుణమాఫీ వంటి పథకాలను అందజేస్తున్నాడని కొనియాడారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చెల్లిస్తూ మార్క్ ఫెడ్ ద్వారా మక్కలు, పిఎసిఎస్, ఐకేపీల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం కూడా చెల్లించారని గుర్తు చేశారు. రైతులు కూడా పంటలను మధ్య దళారులకు విక్రయించకుండా, కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి లబ్ధి పొందాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం తహరాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సాంబారి వినోద్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నగదు ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతాలక్ష్మారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, సర్పంచులు ఆకుతోట రాజేష్, పోతు సుమలత రమణారెడ్డి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, అరికిళ్ల ప్రసాద్, అబ్బు ప్రకాష్ రెడ్డి, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు... : జెడ్పీ చైర్మెన్ సుధీర్‌కుమార్

నవతెలంగాణ- ఎల్కతుర్తి



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీఎం క్రీడా పోటీల్లో భాగంగా, మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్లో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, యువత నిరాశకు లోను కాకుండా మానసిక ధైర్యంతో, పాటు శారీరిక ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు. ఆటల పోటీల్లో గెలిచిన ఓడిన స్పోర్టివ్ గా తీసుకోవాలన్నారు. ఇటీవల విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు కొంతమంది చనిపోవడం బాధాకరమన్నారు. పరీక్షలు పోతే మళ్ళీ రాసుకోవచ్చు ఆత్మహత్య చేసుకుంటే తల్లిదండ్రులకు ఎవరు చూసుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై జక్కుల పరమేష్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, ఎంపీడీవో తూర్పాటి సునీత, నేషనల్ కబడ్డీ ప్లేయర్ పుల్లేని రాజేశ్వరరావు, గోపాల్పూర్ ఎంపిటిసి యశోద రాజేశ్వరరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హైమద్ ,జునైద్, పి ఈ టి బాలమురళీకష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ బత్తిని, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం : జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

నవతెలంగాణ - శాయంపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడానికి నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలలో వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొని క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో గ్రామపంచాయతీ నిర్మాణం చేపట్టిన క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ - 2023 క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అధ్యక్షతన చేపట్టారు. జడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి పాల్గొని మాట్లాడారు. యువకులు చదువుతోపాటు క్రీడలలో పాల్గొనాలని, క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. మండల, జిల్లా, రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చాటాలని సూచించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీబాల్ పోటీలను ప్రారంభించారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

మండలంలోని నూర్జహాన్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గుగులోతు కర్ణాకర్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా పార్టీ సభ్యత్వం కింద రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెక్కు మంజూరు కాగా సోమవారం కరుణాకర్ భార్యకు చెక్కును అందజేశారు. వైస్ ఎంపీపీ రామ్‌శెట్టి లతాలక్ష్మారెడ్డి, స్థానిక సర్పంచ్ కందకట్ల రవి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, తహసిల్దార్ చలమల రాజు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

నవతెలంగాణ - శాయంపేట



మండల ప్రజలకు వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆమె సందర్శించి తనిఖీ చేశారు. వైద్యం కోసం వేచి చూస్తున్నా రోగులతో మాట్లాడారు. అటెండెన్స్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఎంతమంది డాక్టర్లు విధులకు హాజరవుతున్నారని పిహెచ్‌సీ వైద్యాధికారి సాయి కృష్ణను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రోగులకు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం ఆమె వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం శాయంపేట గ్రామానికి చెందిన కోలా చక్రపాణి అరుణ దంపతుల కుమారుడు శ్రీధర్, శ్రీలత వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని వధువరులను ఆశీర్వదించారు. ఆమె వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, ఉప సర్పంచ్ సుమన్, ఎంపిటిసి బాసాని చంద్ర ప్రకాష్, పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, నాయకులు రాజేందర్, రమేష్, పాల్గొన్నారు.

చలో టిడిపి మినీ మహానాడు పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మే 16న ఎన్టీఆర్ శత దినోత్సవ వేడుకల సందర్భంగా వరంగల్ పార్లమెంట్ మినీ మహానాడు కార్యక్రమం వరంగల్ ములుగు రోడ్డు లోని సునీల్ కార్డెన్స్ లో జరుగును దానికి సంబంధించిన అన్ని రకాల పోస్టర్లను టిడిపి నాయకులు విడుదల చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎండి రహీం మాట్లాడుతూ మే 16వ తేదీన జరగబోయే టిడిపి శత దినోత్సవ వేడుకలను ప్రతి కార్యకర్త సైనికుడి లాగా పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. ఆనంతరం ఆటోలకు పోస్టర్లు అంటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, వరంగల్ పార్లమెంట్ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎండి రహీమ్, రాష్ట్ర నాయకులు అర్షనపల్లి విద్యాసాగర్, జి. ఎల్ శ్రీధర్, నాగవెళ్లి సురేష్, చంద్రబాబు యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు చెన్నోజు రఘుబాబు , నల్లకుంట రవి కుమార్, నాయకులు ఉన్నారు.

రాజేందర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సుబేదారి



టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ జన్మదిన వేడుకలు టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్వర్యంలో కలెక్టరేట్ లోని టీఎన్జీఓస్ భవన్‌లో సోమవారం ఘనంగా జరిగాయి. జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర నాయకులు శ్యామ్ సుందర్, సారంగపాణి, లక్ష్మి ప్రసాద్, జిల్లా నాయకులు బింగి సురేష్, రాజేష్ ఖన్నా,రాజీవ్, భరత్, అశోక్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

మైసూర్ బేకరీ ప్రారంభం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ సెకండ్ గేట్ ముందు మైసూర్ బేకరీని సోమవారం ఏసిపి కిరణ్‌కుమార్ ప్రారంభించారు. హైదరాబాద్ తర్వాత హనంకొండ నగరంలో ఇలాంటి బేకరీలు రావడం సంతోషకరమైన విషయం అన్నారు. మైసూర్ బేకరీ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ముజీబ్ ఖాన్ మాట్లాడుతూ నగరంలోని దయ మైసూర్ బేకరీ బ్రాంచ్‌లు చాలా ఉన్నాయని అన్నారు. ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ సీఐ పత్తిపాక దయాకర్, యూనివర్సిటీ ఎస్సై కంకణాల సతీష్, మైసూర్ బేకరీ సయ్యద్ యాసీన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

నవతెలంగాణ-సుబేదారి

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో స్వీకరిస్తున్న దరఖాస్తులను ఆలస్యం చేయకుండా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పలు ప్రాంతాలనుండి వచ్చేనా దరఖాస్తులను అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్‌డిఎ పిడి ఆకవరం శ్రీనివాస్ కుమార్, డిఆర్వో వాసు చంద్ర దరఖాస్తులను స్వీకరించి వివిధ శాఖల జిల్లా అధికారులను వీటిపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 67 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. శాఖల్లవారీగా టు బిహెచ్‌కే డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ -5 , ఏసీపీ హనుమకొండ -1, ఏసీపీ కాజీపేట-2, ఏడి సర్వే అంటే ల్యాండ్ రికార్డ్స్-1, కమిషనర్ డబ్ల్యూఎంసి-5, ఎగ్జిక్యూటివ్స్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ -6, తదితర శాఖల నుంచి వచ్చాయి.

బీసీ హాస్టల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

బీసీ హాస్టల్ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి హనుమకొండ జిల్లాలో ఉన్న వెనుకబడిన తరగతుల 10 ప్రీ మెట్రిక్ వసతి గృహాల్లో మూడవ తరగతి నుంచి పదవ తరగతి చదివే ఆసక్తి గల విద్యార్థులు హాస్టల్ ప్రవేశాలకు జూన్30 లోగా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అలాగే జిల్లాలో గలఐదుపోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు ప్రవేశాల కొరకు ఇంటర్ నుంచి పీజీ వరకు బిసి, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ కులాలకు చెందిన వారు వెబ్సైట్ బీసీ హాస్టల్స్ సిజిజి.జివోవి.ఇన్ ద్వారా జూన్ 30 లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని హనుమకొండ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పుష్పలత కోరారు.



మహిళాభివృద్ధికి సర్వోదయకృషి అభినందనీయం : ఎంపీడీవో పల్లవి

నవతెలంగాణ-కమలాపూర్

మహిళా అభివృద్ధి కి సర్వోదయ చేస్తున్న కృషి అభినందనీయం అని ఎంపీడీవో పల్లవి అన్నారు. సోమవారం మండలంలోని సర్వోదయ యూత్ ఆర్గనైజషన్, నాబార్డ్ ఆధ్వర్యంలో మహిళలకు జీవనోపాదుల పెంపుదల, చిన్న తరహా కుటీర పరిశ్రమల ఏర్పాటు శిక్షణ కార్యక్రమం లో మాట్లాడారు.మహిళల కోసం ఎన్నో అవకాశాలు ఉన్నప్పటికీ సరైన అభివృద్ధి ని అందుకోలేకపోతున్నారని అన్నారు. సర్వోదయ సంస్థ మహిళా సమస్యల పరిష్కారం తో పాటు, మహిళల సాధికారత కోసం, ఆర్థిక స్వావలంబనా కోసం అనేక కార్యక్రమాలు, అవకాశాలు కల్పిస్తోందని అన్నారు.మహిళలు తయారుచేసిన కమలాపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నాయక్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి ఇది ఒక మంచి అవకాశం అన్నారు. 15రోజుల శిక్షణ మీకు మంచి భవిష్యత్తును అందిస్తుందని చెప్పారు. సర్వోదయ సంస్థ కార్యదర్శి డా పల్లెపాడు దామోదర్ మాట్లాడుతు గత 30 సంవత్సరాలనుండి మహిళ ల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు, అవకాశాలు కల్పిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వో దయ కవిరాజ్, ఇందిర, అక్తర్, తెలంగాణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ అనిత, శిక్షణ పొందిన 30మంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప బలం గొప్పదయితే సహకార సంఘాలకు పూర్వ వైభవం

నవతెలంగాణ - ఐనవోలు



ఉమ్మడి వరంగల్ జిల్లాలో వంద సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగియున్న డెబ్బై సహకార సంఘాలు గత పాలక పక్షాల నిర్లక్ష్యం వల్ల కుదేలైనాయి. గతంలో కేవలం స్వల్పకాలిక రుణాలు మాత్రమే అందజేస్తూ నిర్వీర్యమవుతాయ అనే దశలో ఉండగా 2020 లో ఎన్నిక కాబడిన వరంగల్ ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు మార్నేని రవీందర్ రావు, పాలకవర్గ సభ్యులు జాతీయ గ్రామీణ అభివద్ధి బ్యాంకు,రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు సహకారంతో సహకార సంఘాల బలోపేతం కొరకు చర్యలు చేపడుతూనే నేడు తన సహకార సంఘం అయిన నందనం రైతు సేవా సహకార సంఘమునకు పూర్వపు వైభవం కొరకు పునరంకితం అవుదాం. సంఘం మనది సంఘం కోసం మనం అని పిలుపు నిస్తు తనదైన శైలిలో ప్రత్యేక దష్టిని కేంద్రీకరించి సోమ వారం పాలకవర్గ సమావే శాన్ని ఏర్పాటు చేసి నందనం సహకార సంఘ సభ్యులు, ప్రాంతీయ ప్రజా ప్రతినిదుల ఆధ్వర్యంలో సంఘం నందు బ్యాంకింగ్ సేవలు ప్రారంభించారు. నందనం సహకార సంఘం ద్వారా రైతులకు ఎస్ఏఓ రుణాలతో పాటు, దీర్ఘకాలిక రుణా లు, గోల్డ్ లోన్ సౌకర్యం, లాకర్ సదుపాయం అందుబాటులోకి తేవడం, వివిధ కాల పరిమితి డిపాజిట్లు,రికరింగ్, సేవింగ్ డిపాజిట్ పథకాలను కూడా ప్రారం భించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు ,ఎంపీపీ మధుమతి రవీందర్‌రావు సర్పంచులు, బ్యాంకు సీఈఓ చిన్నారావు, జీఎం శ్రీధర్, ఏజీఎం రాజశేఖర్ ,మేనేజర్ రాజు ,శ్రవణ్ ,సమత ,నోడల్ ఆఫీసర్ బద్రు నాయక్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ద్వార ప్రతిష్టాపనకు ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆహ్వానం



నవతెలంగాణ-కాశిబుగ్గ


ఎస్సార్‌నగర్‌లోని జరుగుతున్న ద్వార ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరుకావాలని సోమవారం శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు వరంగల్ ఎంపీ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్ నగర్‌లో జరుగుతున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా ఈనెల 31న జరుగుతున్న ద్వార ప్రతిష్టాపన మహెూత్సవానికి హాజరుకావాలని కమిటీ తరుపున వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌లను వారి నివాసాలకు వెళ్లి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతలు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.




అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక





వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి




నవతెలంగాణ-దుగ్గొండి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాచినపల్లి పిఎసిఎస్ చైర్మన్ సుకిన రాజేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మంపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అండగా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మోడం విద్యాసాగర్, ఉప సర్పంచ్ కత్తి ఏకాంబరం, ఎంపీటీసీ మాలోతు చందర్, పిఎసిఎస్ డైరెక్టర్లు కొమండ్ల సూరయ్య, అజ్మీర సాంబయ్య, నరహరి భాస్కర్ రెడ్డి, నరహరి సునీత, రాజకుమార్ పాల్గొన్నారు.

మార్కెట్‌లో జరుగుతున్న అక్రమాలను అరికట్టండి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్




నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో జరుగుతున్న అక్రమాలపై దృష్టి సారించి అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు సోమవారం జేడీఎం మల్లేశంను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద రెండవ మార్కెట్ అయినా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు వరంగల్ ఉమ్మడి జిల్లా నుండే కాకుండా నల్గొండ, ఖమ్మం, కరీంనగర్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుండి రైతులు తమ పంట సరుకును అమ్ముకునేందుకు పెద్ద సంఖ్యలో వస్తారని తెలిపారు. దీన్ని అవకాశంగా తీసుకొని మధ్యవర్తిగా ఉన్న కొందరు వ్యాపారులు మార్కెట్ అధికారులతో కుమ్మక్కై జీరో వ్యాపారం చేస్తూ మార్కెట్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని అన్నారు. అదేవిధంగా మార్కెట్‌లో పని చేసే కిందిస్థాయి ఉద్యోగులు అధికారుల వేధింపులకు గురవుతున్నట్లు వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి దోషులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కెట్‌లో పనిచేసే ప్రతీ ఒక్కరు రైతు ప్రయోజనాలను కాపాడే విధంగా సమన్వయంతో విధులు నిర్వహించేలా చూడాలని జేడీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు రవీందర్, అంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని పెద్ద సార్


ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలు



నవతెలంగాణ-నెక్కొండ

సర్కార్ కొలువు కోసం రాష్ట్రంలో కొన్ని లక్షల మంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. కానీ ఉద్యోగం సాధించిన ఉద్యోగులు మాత్రం తమ విధి నిర్వహణలో అలసత్వం వహిస్తూ వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళితే నెక్కొండ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఉద్యోగులకు సమయపాలన కొరవడింది. సమయపాలన పాటించకపోవడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి పలు పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న పెద్దసార్ మాత్రం ఇష్టారాజ్యంగా తమకు నచ్చిన సమయంలో వచ్చి పోతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తహసిల్దార్ కార్యాలయానికి వివిధ రకాల పనుల మీద వస్తున్న గ్రామాల ప్రజలు గంటలు తరబడి కార్యాలయం ముందు కూర్చొని వారి కోసం వేచి చూస్తున్నమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సమయపాలన పాటించకపోవడంతో తమ సమయం, కూలీ వృథా అవుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తహసిల్దార్ కార్యాలయంలో పెద్ద సార్ సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా రెవెన్యూ శాఖ అధికారులు మాత్రం జిల్లా కేంద్రంలో ఉన్నతాధికారులు వద్ద పనిఉండటం వలన ఆలస్యం అవుతుందని, సమాధానం చెపుతూ తమ తప్పును దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు. తహసిల్దార్ కార్యాలయానికి పనుల నిమిత్తం వచ్చిన ప్రజల అవసరాలను సత్వరమే చేపట్టాలని వారు కోరుతున్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రంజిత్ రెడ్డి



నవతెలంగాణ-నెక్కొండ

మండలం కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభిమాని కడారి అశోక్ ప్రమాదవశాత్తూ మరణించడంతో మృతదేహం పై పూలమాల వేసి నివాళి అర్పించి మృతుడి కుటుంబాన్ని దోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, జిల్లా కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్, రావుల మధుకర్‌రెడ్డి,ఈదునూరి సాయికృష్ణ, మూసిన శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, బండి శివకుమార్, ఎడ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు శ్రమ దోపిడీకి గురవుతున్నారు

రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్



నవతెలంగాణ-వరంగల్

9 ఏళ్ల నుండి రేషన్ డీలర్లు శ్రమ దోపిడీకి గురవుతున్నారని వరంగల్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ధారావత్ మోహన్ నాయక్ అన్నారు. వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం అదనపు కలెక్టర్ శ్రీవత్సకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూన్ 5లోపు రేషన్ డీలర్లకు గౌరవ వేతనం రూ. 30 వేలు ప్రకటించి, దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల జూన్ 5 నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తామన్నారు. కరోనా బారిన పడి మరణించిన రేషన్ డీలర్లకు కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా, వారి కుటుంబ సభ్యులకు ఏలాంటి నియమ నిబంధనలు లేకుండా రేషన్ షాపులు, రూ.20 లక్షల జీవిత బీమా పథకం అమలు చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్టుపెల్లి లీలా దామోదర్,జిల్లా ముఖ్య సలహాదారులు ఉపేందర్, మండల అధ్యక్షులు గుడిబోయిన పెద్ద గోపి, మంద భారతి రామచందర్, శంకర్ రావు, ఉపేందర్, వెంకట్, నారాయణ, రవి, సోంనాయక్ పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ రావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న మాట్లాడుతూ రైతులకు సరైన మద్దతు ధర అందించడం కోసమే సీఎం కేసీఆర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పీఏసీఎస్ డైరెక్టర్ మురళీధర్ రావు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని తేమ, తాలు, చెత్త లేకుండా మాచర్ వచ్చే విధంగా తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షురాలు గోనెల పద్మ నరహరి, సర్పంచ్ రాజారాం, ఎంపీటీసీ జయరావు, ఏవో పరమేశ్వర్, ఆర్ఎస్ఎస్ గ్రామ కోఆర్డినేటర్ పోతునూరి సుభాష్, రామారావు, పిఏసిఎస్ డైరెక్టర్ బత్తిని మహేష్, కోనకటి వీరమల్లు, పాండవుల రాంబాబు, హైమద్, సదయ్య, సీఈవో నాగెల్లి మొగిలి, రైతులు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ పైపులైన్లు అన్ని కాలనీలలో వేయాలి


సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్



నవతెలంగాణ-మహబూబాబాద్

మిషన్ భగీరథ పైపులైన్లు అన్ని కాలనీలలో వేయాలని నీటి సౌకర్యం కల్పించాలని, కాలనీల్లో మౌలిక సదుపాయలు కల్పించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపాలిటీ ముందు ధర్నా నిర్వహించారు. ముందుగా పట్టణంలో కోర్టు సెంటర్ నుండి ఇందిర గాంధీ సెంటర్, నెహ్రూ సెంటర్, ప్రభుత్వ హాస్పటల్ మీదుగా మున్సిపాటీ కార్యలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి మున్సిపాలిటి సూపరింటెండెంట్‌కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషిన్ భరీరథ పైపులైన్లు ఇంటింటికి కల్పిస్తామని ప్రకటించి మన మున్సిపాలిటిలో మాత్రం వాటికి విరుద్ధంగా అంగబలం, ప్రాతినిధ్యం ఉన్న పార్టీ కాలనీలలో పైపులైన్లు వేసి మిగతా కాలనీలను విస్మరిస్తున్నారని, అధికారులను కలిసి విన్నంచుకున్న పెట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికై అన్ని కాలనీలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఇంటినెంబర్లు, ఇవ్వాలని, కరెంటు సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి బొమ్మన బోయిన అనసూర్యక్క, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హలవత్ లింగన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మయ్య, డివిజన్ నాయకులు సామ పాపయ్య, పర్వత కోటేష్, ఎండి జబ్బార్, ఐలయ్య, గుండెల కృష్ణ, యాకయ్య, కవిత, భానోత్ దేవేందర్, చంద్రమౌళి, రజిత, అనిత, ఉపేందర్, ఉమా, లక్ష్మి, నాగరాజు, యాకాంబరం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య చెప్పారు. గ్రీవెన్స్‌డే సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఆయన ధరఖాస్తులను స్వీకరించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ముందుండాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం చేసుకున్న ధరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 30 విజ్ఞప్తులు రాగా, పోలీస్ 4, మున్సిపాలిటీ 4, వ్యవసాయ శాఖ 2, తదితర శాఖలకు కలుపుకొని మొత్తం 52 ధరఖాస్తులు వచ్చాయని, ఆయా ధరఖాస్తులను పరిష్కారం కోసం ఆయా శాఖలకు పంపుతున్నామని, త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మన్సూరి, కృష్ణవేణి, డిఆర్‌డిఏ పిడి రాంరెడ్డి, జెడ్పీ సిఇఒ వసంత, వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, సిపిఒ ఇస్మాయిల్, డిసిఒ కిరన్‌కుమార్, సంక్షేమ శాఖ అధికారి జయంతి, సివిల్ సప్లై అధికారి రోజారాణి, మేనేజర్ సంధ్యారాణి, పరిశ్రమ శాఖ అధికారి రమేష్, హౌసింగ్ ఈఈ దామోదర్ రావు, పరిపాలనాధికారి మన్సూరి, ఎతేషాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల గోడు పట్టించుకోరా..?




నవతెలంగాణ-నెల్లికుదురు

మా వీవోఏల సమస్యలు పరిష్కరించాలని 29 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తుంటే మాగోడు పట్టించుకోరా..? అని వీవోఏలా సంఘం నిరవధిక సమ్మె కన్వీనర్ నిమ్మకంటి ఇందిరా, పెరుమాండ్ల మంజుల, నసిహత్ బేగం, శ్వేత అన్నారు. మండల కేంద్రంలోని నిరవధిక సమ్మె సోమవారం నాటికి 29వ రోజు సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేము ఎన్ని రోజులుగా నిరవధిక సమ్మె ఎన్నో రకాల కార్యక్రమాలతో నిరసన చేశామని, ప్రభుత్వం,అధికారులుచెప్పిన మాట ప్రకారం గ్రామస్థాయిలో విధులు నిర్వహించామని అన్నారు. చాలీచాలని వేదనలతో ఇబ్బందులు పడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో భాగస్వాములై గ్రామస్థాయిలో ప్రతి పథకాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించామన్నారు. కొన్ని సందర్భాల్లో భోజనం చేయకుండా కూడా ప్రభుత్వం అధికారం చెప్పిన మాట ప్రకారం విధుల్లో భాగంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు విధులు నిర్వహించామన్నారు. ఇంత కష్టపడి పని చేసి ప్రభుత్వానికి కృషి చేసిన మా వివోఏలను పట్టించుకోరా..? అని వారు ప్రశ్నించారు. ఇన్ని ఏళ్లుగా కష్టపడి ప్రభుత్వానికి అండగా ఉంటూ పని చేస్తున్నప్పటికీ మా గోస పట్టించుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో తెలియడంలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు మా కోసం పట్టించుకుని మా గోడు వినిపించుకొని మా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల గ్రామస్థాయిలో మహిళలను, సంఘీభావం తెలిపిన ప్రతీ ఒక్కరి కలుపుకొని పోతూ ఉద్యమాలు చేస్తామన్నారు. మా సమస్యలు పరిష్కారం అయ్యేదాకా వదిలేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బండి మంజుల, సంఘం యాకన్న, రాజేందర్, ఉపేందర్, ఉష, శ్వేత, లింగన్న, లక్ష్మి, నసీహత్ బేగం, శ్రీను, రాము పాల్గొన్నారు.

రూ.895 కోట్లతో 4270 అభివృద్ధి పనులు

జీడబ్ల్యూఎంసీ మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. 8ఎజెండా అంశాలకు కౌన్సిల్ ఆమోదం పొందాయి. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అందరి సహకారంతో రెండు ఏళ్ల పదవికాలం దిగ్విజయంగా పూర్తి చేసుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు.రెండు సంవత్సరాల్లో అన్ని పథకాలు కలిపి సుమారు రూ. 895 కోట్ల వ్యయంతో 4270 పనులు ప్రతిపాదించగా అందులో 60% పనులు పూర్తి అయ్యాయి. మిగిలిన పనులు పురోగ దశల్లో ఉన్నాయి. నగరంలోని 66 డివిజన్లో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నది. వరంగల్ నగర ప్రజలకు ప్రతిరోజు త్రాగునీటి సరఫరాపై దృష్టి పెట్టడం జరిగింది 90% శాతం కాలనీలకు రోజు నల్లా నీళ్ల వస్తున్నాయని మిగిలిన 10% త్వరలో పూర్తవుతాయి.లీకేజీలు, పాత పైప్‌లైన్లు, తదితర త్రాగునీటి పనుల కోసం 15వఆర్థిక సంఘం సుమారుగా రూ. 10 కోట్ల నిధులను మంజూరి నిమిత్తం నేటి కౌన్సిల్‌లో ప్రతిపాదించడం జరిగిందని. ఇదే కాకుండా నగరంలోని 51 కాలనీలో త్రాగునీటి సరఫరా చేసేందుకు తగిన ప్రణాళికలు రూపొందించి నీటి సరఫరా తీరును అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. రెండు మూడు నెలల్లో అన్ని కాలనీలకు ప్రతిరోజు త్రాగునీరు అందించడం జరగుతుందని చెప్పారు. వరంగల్ నగరాన్ని రాబోయే వర్షాకాలంలో ముంపు నుంచి తప్పించేందుకు సుమారు రూ. 150 కోట్ల నిధులతో వరద నీటి కాలువలు కల్వర్టుల నిర్మాణ పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి.ఇందులో భాగంగానే జనరల్ ఫండ్స్ ద్వారా 33 ప్రధాన నాలాల్లో పూడికతీత పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈ నెలాఖరు నాటికి నాలాల పూడికతీత పూర్తవ్వాలని ఇంజనీర్‌లను ఆదేశించడం జరిగిందన్నారు. నగరంలోని 66 డివిజన్లో అంతర్గత డ్రైనేజీల్లో పూడికతీత పనులు పారిశుద్ధ్య కార్మికులచే నిర్వహిస్తున్నామన్నారు. ఈ పనులు కూడా నెలాఖరు నాటికి పూర్తవుతాయి. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురికాకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నమన్నారు.

నీటి సరఫరాకు ఐదు కోట్ల మంజూరు...

2023-24 సంవత్సరానికి ఏఎంసీ ద్వారా పవర్ బోర్లు, చేతిబోర్లు, పైప్‌లైన్ లీకేజీలు నీరందని ప్రాంతాలకు త్రాగునీటి సరఫరా నిర్వాహణ కొరకు రూ.5 కోట్ల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.బల్దియా కార్యాలయంలో ప్రత్యేకంగా నీటి సరఫరా సెల్ ఏర్పాటు చేసి ఎత్తు ప్రాంతాలలో నీరు అందని చివరి ఇంటి ప్రాంతల ప్రజలకు బల్దియ అధికారులు ఫోన్ చేసి నీటి సరఫరా సమస్యలు తెలుసుకుని వేంటనే పరిష్కరించడం జరుగుతున్నదని, ఇప్పటి వరకు 896 కాల్స్ చేసి 60 శాతం సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు.

కుక్కల, కోతుల, పందుల నివారణకు ప్రణాళికలు...

నగరంలో కుక్కలు,కోతులు, పందుల బెడద దృష్ట్యా వాటి నివారణకు ప్రణాళిక బద్ధంగా దశల వారీగా చర్యలు చేపట్టడం జరుగుతోంది. నగరంలో కుక్కల బెడద తీవ్రంగా ఉన్న నేపథ్యంలో కుక్కలకు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తూ వాటి సంతానాన్ని నియంత్రించడం కోసం హసన్‌పర్తిలో గల అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రంలో ప్రతిరోజు కుక్కలకు ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతున్నదని, నగర అవసరాల దృష్ట్యా అక్కడే మరో అనిమల్ బర్త్ కంట్రోల్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం బల్దియాలో ఉన్న 2 స్వర్గరథాలకు తోడుగా మరో 4 (2 స్వర్గరథాలు, 2 ఆఖిసఫర్ రథాలు), డస్టబిన్స్, ట్రాక్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు తమ తమ డివిజన్లలో ఉన్న సమస్యల పరిష్కారాల కొరకు మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. మిషన్‌భగీరథకు సంబంధించిన సమస్యలు పైపులు లీకేజీలు, కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సరఫరా సమస్య, వంగిన విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు, స్మశాన వాటికల ఏర్పాటు, రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీలు నిర్మాణం, అంతర్గత రోడ్లు, మంచినీటి పైప్లైన్ల కనెక్షన్స్, మంజూరు అయిన పనులను కాంట్రాక్టర్ ప్రారంభించక పోవడం, సకాలంలో కాంట్రాక్టర్‌లు పూర్తి చేయకపోవడం, కోతుల, పందుల, కుక్కల బెడద, వంటి నసస్యలు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్‌లు కోరాగా, ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవలసిందిగా సంబంధిత అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి,ఎంఎల్‌సీ బస్వరాజు సారయ్య, వరంగల్ కలెక్టర్, బల్దియా ఇంచార్జి కమిషనర్ ప్రావీణ్య, డిప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మసూద్ తదితరులు పాల్గొన్నారు.

బల్దియాలో కరపత్రం కలకలం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగరపాలక సంస్థలో ప్రధాన కార్యాలయం ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తులు కరపత్రాన్ని విడుదల చేశారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులు పరిష్కారం కావడం లేదని, స్మార్ట్ సిటీ పనులు అసంపూర్తిగా నెలకొన్నాయి. రెండు నెలల నుండి పూర్తిస్థాయి కమిషనర్ లేకపోయేసరికి ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు వివిధ విభాగాల అధికారులు సమయపాలన పాటించడం లేదని కరపత్రంలో ముద్రించి విడుదల చేశారు. ఈ కరపత్రం సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టింది. ఈ విషయం గురించి మేయర్ దృష్టికి తీసుకువెళ్లగా, కరపత్రం విడుదల చేసిన విషయం గురించి దాటవేశారు.

నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

నవతెలంగాణ-జనగామ

స్థానిక ఎంసిహెచ్ ఆస్పత్రి సమీపంలో నిర్మాణం చేస్తున్న హెల్త్ క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆదేశించారు. సోమవారం క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పలు విషయాలను సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యంఅందించేందుకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. మున్సిపల్ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో రాష్ట్రంలోనే జనగామ మున్సిపాలిటీ నెంబర్ వన్‌గా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున,ఎంపీపీమేకల కళింగరాజు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్‌రావు, సూపరింటెంట్ డాక్టర్‌సుగుణాకర్ రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ క్రీడాకారులకు సన్మానం


నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు మండలంలోని ఛాగల్ గ్రామానికి చెందిన అన్నెపు కుమార్, చంద్రు తండా గ్రామానికి చెందిన మాలోత్ అఖిల ఎంపిక కాగా, సోమవారం డివిజన్ కేంద్రంలోని సాయి వైష్ణవి కళాశాలలో షూటింగ్ బాల్ జిల్లా అసోసియేషన్ బాధ్యులు ఘనంగా సన్మానించారు. ఈ జాతీయ పోటీలు ఉత్తరప్రదేశ్ వారణాసిలో ఈనెల 25నుంచి ప్రారంభం కానున్నాయని, జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభను కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ జిల్లా చైర్మన్ ఇనుగాల యుగేందర్ రెడ్డి, అధ్యక్షులు మంద రమేష్, ఉపాధ్యక్షులు బొజ్జపల్లి సుభాష్, రజాక్, భూక్య సుధాకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, పీఈటీలు సుధాకర్, చందర్, సఫర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్


ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను సత్వర పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌లు అశ్విని తానాజీ వాకాడే, శ్రీవాత్స అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశహాలులో ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన వినతులను స్వీకరించి పరిష్కారదిశగా సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్‌లు ఎండార్స్మెంట్ చేసి పంపించడం జరిగింది. గతంలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై తీసుకున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు ప్రజావాణిలో 63 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ కార్య క్రమంలో డిఆర్‌డిఓ సంపత్ రావు, అధికారులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని మిల్లర్లకు రాత పూర్వకంగా ఆదేశాలు ఇవ్వాలి : ఏఐకేఎంఎస్

నవతెలంగాణ-పర్వతగిరి

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం మిల్లర్లకు రాత పూర్వకంగా ఆదేశాలు జారీ చేయాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాచర్ల బాలరాజు సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాలు ప్రారంభించి వారం రోజుల తర్వాత, గాని వరి ధాన్యం కాంటాలు మొదలు కాలేదు. అయితే గత , 15 రోజులు పడిన వర్షాల వల్ల వరి ధాన్యం తడిసి మొలకలు రావడంతో రైతుల దీన పరిస్థితి ప్రభుత్వానికి తెలియని కాదని అన్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యం మొలకెత్తినప్పటికీ మేము కొంటామని మంత్రులు, ఎమ్మెల్యేలు పత్రికా ముఖంగా ప్రకటించారు. కానీ వాస్తవ ఆచరణలో ఇది అమలు కావడం లేదన్నారు. కాంట అయిన వరి ధాన్యంలో తడిసిన వడ్లను రైస్ మిల్లర్లు కొనుగోలు చేయమని అంటున్నారని, దీనివల్ల సొసైటీ ఐకెపి ఓడిసిఎంఎస్ లాంటి సెంటర్లలో ధాన్యం సక్రమంగా కొనుగోలు జరగడం లేదు. గత 20 రోజుల నుండి కొనుగోలు కేంద్రాల్లోనే తమ వడ్లు ఎప్పుడు కొనుగోలు జరుగుతాయని ఆందోళన చెందుతున్నారని తెలిపారు.ప్రకృతి బీభత్సం వల్ల కొంత నష్టం జరిగితే దీని సాగుగా తీసుకొని వ్యాపారులు కూడా రైతులను నష్టానికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంత జరుగుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు న్యాయం జరిగేటట్లుగా పని చేయడం లేదని విమర్శించారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయమన్న మిల్లు యజమానులపై చర్యలు తీసుకోవడానికి ముందుకు రావడం లేదు. రైతుల పరిస్థితి అటు ప్రభుత్వానికి ఇటు మిల్లర్లకు మధ్య ఆడకత్తెరలో పోకచెక్కలాగా తయారయిందని చెప్పారు. ప్రభుత్వం ప్రకటించినట్లుగా సమిష్టి ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని తడిసిన ధాన్యంను కూడా కొనుగోలు చేయాలని మిల్లర్లకు రాతపూర్వకంగా ఆదేశాలు ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నామన్నారు.

వ్యవసాయ మార్కెట్‌లో మహా అన్నదానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

హనుమాన్ జయంతి సందర్భంగా సోమవారం వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి సహిత అభయాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ ఛాంబర్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మరియు శ్రీలక్ష్మీ గణపతి సహిత అభయాంజనేయ స్వామిదేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో వ్యాపారులు, ఆలయ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు, కార్మికులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.నగేష్



నవతెలంగాణ-నల్లబెల్లి


స్థానిక పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా ఎన్.నరేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బదిలీపై విఆర్‌లో ఉన్న ఎస్సై నగేష్‌ను నల్లబెల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్చార్జి ఎస్ఐగా ఇక్కడ పని చేసిన సురేష్ నాయక్ నర్సంపేట పోలీస్ స్టేషన్ తిరిగి వెళ్లారు.


విద్యుత్ షాక్‌తో గేదె మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో రైతు లాకావతు భోజ్యకు చెందిన పాడి గేదె సోమవారం మేత మేయడానికి వెళ్లి వ్యవసాయ విద్యుత్ ఎల్‌టి లైన్ కింద పడి ఉండి గేదె విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. కాగా 50 వేల విలువ గల గేదె మృతి చెందడంతో రైతు భోజ్య బోరున విలపించారు.ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.







నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉషాదయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని వల్మిడిలో సోమవారం జరిగిన గ్రామ బీఆర్‌యస్ పార్టీ అధ్యక్షుడు పంగ సైదులు కుమారుడు అఖిల్-మమతల వివాహ వేడుకలకు హాజరైన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరు నవీన్ కుమార్, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, వల్మిడి సర్పంచ్ కత్తి సైదులు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ వీరేందర్ సస్పెండ్



నవతెలంగాణ-వరంగల్

వ్యవసాయ భూవివాదంలో నిందితుడికి సహకరించి నందుకు గాను గతంలో రఘునాథపల్లి ఎస్సైగా పని చేసిన ఎస్.వీరేందర్‌ను గతంలో పోలీస్ కమిషనరేట్ విఆర్‌కు బదిలీ చేయడం జరిగింది. ఈ వ్యవసాయ భూ వివాదానికి సంబంధించి అధికారులు నిర్వహించిన విచారణకు ఎస్సై సహకరించకపోవడంతో పాటు ఈ వివాదంలో ఎస్సై నిందితుడికి సహకరించడంతో పాటు సంబంధించిన బాధితుల్ని ఇబ్బందులు గురి చేసినట్లుగా విచారణలో నిర్ధారణ కావడంతో ఎస్సై వీరేందర్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.



రైతులను ఇబ్బందులకు గురి చెయ్యొద్దు

బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పూండ్రు నవీన్‌రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ధాన్యం కొనుగోలులో రైతుల్ని ఇబ్బందులకు గురి చెయ్యొద్దని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పూండ్రు నవీన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని విశ్వనాథపూర్ స్టేజీ వద్ద చంద్రు తండా, పరిసర గ్రామాల రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ధాన్యం కొనుగోలు నిర్వహకులు ఇబ్బందులకు పాల్పడుతున్నరంటూ ఆవేదనతో రైతులు వరిధాన్యం రోడ్డుపై పోసి నిప్పంటించి, నిరసన వ్యక్తం చేశారు. ఇందుకు మద్దతుగా బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పూండ్రు నవీన్‌రెడ్డి పాల్గొని రైతుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటలను రాష్ట్ర ప్రభుత్వం, కొనుగోలు చేయకుండా రైతులను అనేక ఇబ్బందులు పెట్టడం సిగ్గుచేటన్నారు. తాలు పేరిట కొర్రీలు పెడుతూ క్వింటాకు 3 నుంచి 4 కిలోల వడ్లు రైస్ మిల్లర్స్ యజమాన్యాలు తీసివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ధాన్యం ఏవిధంగా ఉన్నా కొనుగోలు చేస్తామన్న పాలకులు ఈవిధంగా రైతులను ఇబ్బందులు పెట్టడం ఏంటనీ ప్రశ్నించారు. తక్షణమే ఆర్డీఓ ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను ఏకం చేసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిజెపి కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అక్కిరెడ్డి విద్యాసాగర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు మాచర్ల ఎల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

టీఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. టీఎస్ యుటిఎఫ్, పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ ఎంతో దోహదపడుతుందని అన్నారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులను ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు వీరమల్ల బాబయ్య అధ్యక్షతన జరిగిన స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ కార్యక్రమానికి ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు ఆంగ్లం పట్ల భయాన్ని తొలగించి అభిరుచిని పెంచడానికి శిక్షణా తరగతులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు మాట్లాడుతూ తరగతులను సద్వినియోగం చేసుకున్న విద్యార్థులందరు ప్రాక్టీస్ చేయాలని, భయం వదిలి ఇష్టాన్ని పెంచుకోవాలని ఉద్బోధించారు. మహాత్మా హెల్పింగ్ సొసైటీ అధ్యక్షులు గంట రవీందర్ సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవడం కొరకు గ్రామర్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య, జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రమేష్, బచ్చన్నపేట్ అధ్యక్షులు కృష్ణ మూర్తి, రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించిన శాగ నర్సయ్య, కనకయ్య, త్రివిక్రమ రావు, శ్రీధర్, రషీద్, రిటైర్డ్ ఉపాధ్యాయులు దీపక్, పి.మధు, కె.శ్రీనివాస్, తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల రజతోత్సవ సమ్మేళనం



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని ముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1997-98 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఇరవైఅయిదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఇందులో ఆనాటి ఉపాధ్యాయులైన సుదర్శనం, దివాకర్, యుగంధర్, అక్బర్, రామాచారి, సమ్మయ్య, ప్రభాకర్ ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణిలను సన్మానించారు. కార్యక్రమ నిర్వాహకులుగా రాజేష్, రవి, యాదగిరి, ఉపాచారి వ్యవహరించారు.

మహిళ సమాన్ సేవింగ్ ఖాతాలకు అనూహ్య స్పందన

నవతెలంగాణ-తొర్రూరు

పోస్ట్ ఆఫీస్ మహిళా సమాన్ సేవింగ్ సర్టిఫికెట్ ఖాతాలకు అనూహ్య స్పందన లభిస్తుందని తొర్రూర్ సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీ లావూరి సైదా తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడారు. తొర్రూర్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రతి గ్రామంలో 100 ఖాతాలకు పైగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ఖాతాలో అమ్మాయిలు లేదా మహిళలు కనీసం రూపాయలు ఒక వెయ్యి నుంచి గరిష్టంగా రెండు లక్షలతో ఈ ఖాతాను ప్రారంభించవచ్చునని, ఈ డిపాజిట్లపై 7.5 శాతం త్రైమాసికానికి చక్రవడ్డీతో (దాదాపు 8 శాతం) వస్తుందని చెప్పారు. ఒకసారి ఖాతా ప్రారంభించిన తర్వాత మూడు నెలల వరకు మళ్లీ తెరవరాదన్నారు. మొత్తంగా 2 లక్షలు మించరాదని, ఒక సంవత్సరం తర్వాత 40 శాతం అమౌంట్ నీ విత్ డ్రా చేసుకోవచ్చు అన్నారు. మీ దగ్గరలోని పోస్ట్ ఆఫీస్‌లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ నాగమల్ల కృష్ణమూర్తి, పోస్టల్ అసిస్టెంట్స్ శ్రీకాంత్, ఓం ప్రకాష్ మెయిల్ ఓవర్సీస్ సైదులు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ స్థలాలను పరిరక్షించాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

మున్సిపాలిటీ స్థలాలను గుర్తించి రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మున్సిపాలిటీ స్థలాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన నాటి నుండి జిల్లా అభివృద్ధిలో భాగంగా పట్టణ ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించవలసిన భాధ్యత అధికారులపై ఉందన్నారు. మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దడానికి చేపట్ట వలసిన పనులపై దృష్టి పెట్టాలన్నారు. ముందుగా మున్సిపల్ స్థలాలను గుర్తించి హద్దులు ఏర్పాటు చేస్తూ సర్వే నెంబర్లతో సహా మ్యాప్‌లను రూపొందించాలన్నారు. కొండపల్లి గోపాలరావు నగర్‌లోని బరియల్ గ్రౌండ్‌కు ప్రహరీ ఏర్పాటు చేయాలన్నారు. అంగడి, జంతుపరిరక్షణ కేంద్రం, గోశాల ఒకే చోట ఏర్పాటు చేయాలన్నారు. దాశరథి పార్క్‌పనులను స్మృతివనంగా చేపట్టి మున్సిపాలిటీ అభివృద్ధి పరచాలన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఓసిక్లబ్ లీజ్ వివరాలపై సమీక్షిస్తూ కోర్ట్ కేసులుంటే పరిష్కరించుకోవాలన్నారు. నూకల రామచంద్రా రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసే స్థలాన్ని పిల్లల పార్క్‌గా తీర్చిదిద్దాలన్నారు. మున్సిపాలిటీ ముఖద్వారాలను తీర్చిదిద్దాలని, అనంతారం దారిలో హరిత హారం, సలార్ తండా గుడి వద్ద డిఎస్పీ, ట్రాఫిక్ పోలీస్ కార్యాలయాల స్థలాలకు చర్యలు తీసు కోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కొమరయ్య, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, తహసీల్దార్ ఇమ్మనియెల్, కలెక్టర్ కార్యాలయం సెక్షన్ అధికారి పున్నం చందర్, సర్వేయర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఐలయ్య పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండల కేంద్రానికి చెందిన ధర్మారపు సోమయ్య (74) వృద్ధాప్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట ఉపసర్పంచ్ శ్రీరాం రాము, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి, ఎస్ఎంసీ చైర్మన్ సుంకరి అంజయ్య, మాజీ ఎంపీటీసీ జలగం బక్కమ్మ, వార్డు సభ్యులు చెరుకు యాకయ్య, బీఆర్ఎస్ నాయకులు ఈదురు వెంకన్న, ఈదురు శ్రీనివాస్, రాయరాపు కుమారస్వామి, చిలుక సిద్దు, శ్రీరాం చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

హర్షవర్ధన్‌కు సన్మానం

నవతెలంగాణ-పెద్దవంగర

గంట్లకుంట గ్రామానికి చెందిన చింతల యాకయ్య-లక్ష్మి దంపతుల కుమారుడు పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించాడు. విద్యార్థి కరీంనగర్ జిల్లాలోని గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించాడు. హర్షవర్ధన్ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను రాష్ట్ర ఎస్సీ, గిరిజన, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

గ్రీవెన్స్ దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టారాదని సాధ్యమైనంత త్వరలో వాటిని పరిష్కరించాలని అన్నారు. సోమవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి విజ్ఞప్తులు స్వీకరించారు. గూడూరు మండలం గోవిందాపురానికి చెందిన మేకల వెంకన్న తన తండ్రి 1992 సంవత్సరంలో సర్వే నెంబర్.111/బిలోని 0.37 గుంటల భూమిని గునిగంటి రాజయ్య, వెంకటయ్యల వద్ద కొనుగోలు చేసినటువంటి భూమిని అప్పటి నుండి ఖాస్తులో ఉంటూ సాగుచేసుకుంటుండగా అట్టి భూమి పట్టా పాసుపుస్తకాల కొరకు సాదాబైనామా ద్వారా దరఖాస్తు చేసుకోగా పట్టా రాలేదు ఇప్పుడు పట్టా చేయించి ఇప్పించుట కొరకు వారిని అడగగా దౌర్జన్యానికి పాల్పడుతున్నారని అట్టి భూమికి తన పేరుపై పట్టా చేపించి న్యాయం చేయాలని కోరారు. మరిపెడ మండలం తానంచర్ల గ్రామానికి చెందిన యాసరపు స్వప్న 2015 సంవత్సరంలో దేవి ఒకేషనల్ కాలేజీలో ఏఎన్ఎం కోర్స్ పూర్తి చేసి, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ఫీమేల్ కోర్సు మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చేశానని తనకు ఇద్దరు పిల్లలు అని కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉందని ఆర్‌బిఎస్‌కేలోని ఏఎన్ఎం ఉద్యోగానికి నా యొక్క విద్యార్హతలు తగినవని తనకు ఆఉద్యోగం ఇప్పించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన సామరవి ఈజీఎస్‌లో తన ఇంటిలో మరుగు దొడ్డిని నిర్మించుకున్నానని అట్టి బిల్లును ఇప్పించగలరని కోరారు. పట్టణంలోని పత్తిపాక ప్రాంతానికి చెందిన పోతుగంటి మల్లయ్య 2007 సంవత్సరంలో చిన్నాల జగన్మోహన్ అనే వ్యక్తి సర్వే నెంబర్ 508,510 లలో ప్లాట్లు చేసి విక్రయించగా అందులో ప్లాట్లు కొన్నామని గత 15 సంవత్సరాలుగా ఉన్న అట్టి స్థలం మా కబ్జాలోనే ఉన్నదని ఇప్పుడు దానిని వేరే ఇతర వ్యక్తులు కబ్జా చేసి మున్సిపాలిటీ ద్వారా నిర్మాణ అనుమతులను పొందడానికి ప్రయత్నిస్తున్నారు. వారికి ఎటువంటి అనుమతులు మంజూరు చేయకుండా నిలిపి వేసి తమ స్థలానికి రక్షణ కల్పించాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు తమ పాత కార్యాలయంలోని ఫర్నిచర్‌ను సామాగ్రిని పూర్తిగా ఖాళీ చేసి వేరే ఇతర కార్యాలయాలకు ఉపయోగపడే విధంగా చేయాలని అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో ఈరోజు నుండి ప్రారంభమవుతున్న సీఎం కప్‌కు సంబంధించిన క్రీడలపై స్పెషల్ ఆఫీసర్స్ దృష్టి పెట్టాలన్నారు.

జిల్లాస్థాయిలో వచ్చేవారం 22వ తేదీ నుండి మొదలవుతాయని అన్నారు. అన్ని కేంద్రాలలో ధాన్యం సేకరణ వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ డే లో జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ సమ్మిట్ విజయవంతం : డీడీ సత్యవతి

నవతెలంగాణ-మహబూబాబాద్

గిరిజన సంక్షేమ శాఖ, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఐటీడీఏ ఏటూర్ నాగారం ప్రాజెక్టు అధికారి ఆదేశాల ప్రకారం 15 రోజులపాటు నిర్వహించిన సమ్మర్ సమ్మిట్ విజయవంతంగా ముగిసిందని గిరిజన సంక్షేమ శాఖ మహబూబాబాద్ డిప్యూటీ డైరెక్టర్ సత్యవతి అన్నారు. సోమవారం మానుకోట పత్తిపాకలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ముగింపు సమావేశంలో సత్యవతి మాట్లాడారు. ఈ క్యాంపులో వివిధ రకాల నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించడానికి రిసోర్స్ పర్సన్స్ చాలా కృషి చేశారన్నారు. 15 రోజులు ఈ పాఠశాలలో క్యాంపును దిగ్విజయంగా నిర్వహించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్స్ అందరినీ అభినందించారు. ఏసియం వీరులాల్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు చాలా చక్కగా అనేక విషయాలలో సమ్మర్ సమ్మిట్ క్యాంపులో అందించడం జరిగిందని అన్నారు. కొత్తగూడా ఏటిడిఓ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ గిరిజన విద్యార్థులకు అందించిన గొప్ప అవకాశం సమ్మర్ సమిటీ క్యాం పు నిర్వహణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్ నా యక్ మాట్లాడుతూ ఈ నేర్చుకున్న విషయాలన్నింటినీ పాఠశాలలు తిరిగి పునః ప్రారంభమైన తర్వాత మీమీ పాఠశాలలో గల విద్యార్థులకు నేర్పి వారికి కూడా తోడ్పాటు అందించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ పి.ప్రభాకర్, వెంకన్న రవీందర్, శంకర్, నరేష్, డాన్స్‌మాస్టర్ రాజు, నాలుగో తరగతి సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే తరలించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

కొనుగోలు కేంద్రాలలో ధాన్యం మొక్కజొన్న పంటలను కొనుగోలు చేసిన తక్షణమే రవాణా చేపట్టి తరలించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ధాన్యం మొక్కజొన్న కొనుగోళ్లు ను సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నా లేకపోయినా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలువ ఉంచరాదని రవాణా చేపట్టి తరలించాలన్నారు. టార్పాలిన్స్ ఉన్న తాత్కాలికంగా ధాన్యం తడవకుండా వినియోగించడానికి మాత్రమేనని ప్రతిరోజు కనీసం 3 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించేందుకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వాహనాలను ధాన్యం రవాణాకు సిద్ధంగా ఉంచుకోవాలని మధ్యాహ్నం 12 గంటల వరకు ధాన్యాన్ని పరిశీలించి మాయిచ్చర్ వచ్చిన ధాన్యాన్ని ముందుగా కొనుగోలు చేపట్టాలని రెవెన్యూ అధికారులు ఆన్లైన్ ఎంట్రీ త్వరగా చేయించి సాయంత్రం నాలుగు గంటల లోపు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్స్‌కు తరలించి ట్రాక్ షీట్ కట్ చేసే వరకు పర్యవేక్షించాలన్నారు. హమాలీల కొరత రాకుండా చర్యలు తీ సుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని కుప్పలుగా ఉంచరాదని ఆరబెట్టుకోవాలని సూచించారు. సూర్యాపేట నల్గొండలలో మిల్లర్స్‌తో మాట్లాడి 20 మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం దింపుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చత్రునాయక్, పౌరసరఫరాల అధికారి నర్సింగ్ రావు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి, ఆర్డీవో రమేష్ రాథోడ్, గిరిజన కార్పొరేషన్ మేనేజర్ సమ్మయ్య, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఎంజీఎం సూపరిండెంట్ పై అట్రాసిటీ కేసు నమోదు

నవతెలంగాణ-మట్టెవాడ

దళిత సంఘాల నాయకులు వరంగల్ ఎంజీఎం సూపర్డెంట్ వి.చంద్రశేఖర్‌లు ఒకరిపై ఒకరు మట్టవాడ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయడం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో తీవ్ర చర్చకు దారి తీసింది. దుగ్గొండి మండలం నా చిన్న పెళ్లి గ్రామానికి చెందిన కాసు రాము ప్రమాదంలో కాలు విరిగి రక్తస్రావంతో వరంగల్ ఏంజీఎం ఆసుపత్రికి వచ్చిన కేసులో వైద్యుల నిర్లక్ష్యం వల్ల బాధితుడు మృత్యువాత పడ్డాడని ఆరోపిస్తూ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి వైద్యుల తీరుపై పడుతూ చనిపోయిన రాము బంధువులు దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున నిరసన తెలిపిన విషయం విధితమే. ఈ ఉదాంతం పై నిలదీస్తున్న క్రమంలో దళిత సంఘ నాయకులతో సూపరిండెంట్ చంద్రశేఖర్ కుల దూషణ చేశారని ఆరోపిస్తూ మట్టేవాడ పిఎస్‌లో దళిత సంఘ నాయకులు సోమవారం కేసులు పెట్టారు. తనపైదురుద్దేశంతో వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశంతోనే ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేశారని ఆరోపిస్తూ ఎంజీఎం సూపర్డెంట్ తిరిగి మట్టేవాడ పిఎస్‌లో దళిత సంఘాల నాయకుల పై ఫిర్యాదు చేశారు. తనకుఎవరిపైన ఎటువంటి కక్షలు లేవని వైద్యులు వైద్యులు వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో ఆసుపత్రి పైగుంపులు గుంపులుగావచ్చి బెదిరింపులకు పాల్పడుతూ మాట్లాడడం మంచిది కాదని హితవు పలికారు.

గీత కార్మికులకు లైసెన్స్‌లు ఇవ్వాలి

నవతెలంగాణ - పర్వతగిరి

కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం వెంటనే స్పందించి లైసెన్స్‌లు ఇవ్వాలి అని మండలంలోని కొంకపాక గీత కార్మికులు సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ డా.అశ్విన్ తానాజీని కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. చాల మంది పేద కుటుంబాలకు చెందినవారు మాత్రమే లైసెన్స్‌లు లేకుండా చెట్లు ఎక్కి కల్లు ఒడుస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. చట్టం ప్రకారం మాట్లాడితే లైసెన్స్ లేకుండా చెట్లు ఎక్కడం నేరం అంటున్నారు. మరి వారు ప్రమాదానికి గురైన, మరి వారు పెన్షన్‌కి అర్హులు కావాలన్న, వారి కుటుంబాలకు ఆసరా ఉండాలన్న లైసెన్స్‌లు తప్పనిసరి అయినా అధికారులు మాత్రం స్పందిచకపోవటం దుర్మార్గమన్నారు. సంబంధిత అధికారులు స్పందించి గీత కార్మికులకు లైసెన్స్‌లు జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

నవతెలంగాణ-ఖానాపురం

రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని దబ్బీర్ పేట గ్రామ సర్పంచ్ బానోతు నీలమ్మ రాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోని దబ్బీర్ పేట గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు వారు ఏర్పాటుచేసి మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన షరతలను రైతులు పాటిస్తూ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తేవాలని అన్నారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారి ధాన్య కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకారపు అనిల్, డైరెక్టర్ అన్నంనేని రవీందర్ రావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిద్దబోయిన పాపయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి బైరి యాకయ్య, నాయకులు ఈసం నర్సయ్య, పెరబోయిన నరేష్, యూత్ కమిటీ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి

నవతెలంగాణ-నర్సంపేట

ఉపాధి హామీ పథకం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన చోటుచేసుకొంది. సోమవారం మండలంలోని గురిజాల గ్రామంలోని పెద్దెరువులో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పూడికతీసి ఒండ్రు మట్టిని తరలిస్తుండగా అదపు తప్పి ట్రాక్టర్ బోల్తాపడింది. ట్రాక్టర్ డ్రైవర్ పెండ్యాల మహేందర్(25) తీవ్రగాయాలు కాగా108లో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు చికిత్స చేశారు. తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న మహేందర్ కొద్ది సేపట్లనే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. మహేందర్‌కు జాబ్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ లేదని ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చేతికొచ్చిన మొక్కజొన్న పంట బుగ్గి పాలు



నవతెలంగాణ-రాయపర్తి

అష్ట కష్టాలు పడి పండించిన మొక్కజొన్న పంట కోత దశకు వచ్చేసరికి ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదకడానికి గురై బుగ్గిపాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని గణేష్ కుంట గ్రామపంచాయతీకి చెందిన మునావత్ రెడ్యా నాయక్ తనకు ఉన్నటువంటి మూడు ఎకరాల వ్యవసాయ పొలంలో మొక్కజొన్న పంట సాగుచేస్తున్నాడు. పంట కోత దశకు వచ్చిన గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు చేనుకు నిప్పు అంటుకోవడంతో పంట పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో మంటలు అదుపు చేద్దామన్న తమతో కాలేదని వారు వాపోతున్నారు. పంటను నష్ట పోయినందున రాష్ట్ర సర్కారు దయ తలచి తమకు నష్ట పరిహారం చెల్లించాలని వేడుకున్నారు.

ఉపాధి హామీ కూలీల బకాయిలను వెంటనే ఇవ్వాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి హామీకూలీల వేతన బకాయిలు గత సంవత్సరం నుండి నేటి వరకు ఇవ్వలేదని వాటిని వెంటనే విడుదల చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుల భాగంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంకకు ప్రతినిధి బృందం వినతిపత్రం ఇచ్చారు. అనంతరం కలెక్టరేట్ ముందు నిర్వహించిన ధర్నాకు జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షుడు వహించగా వీరన్న మాట్లాడారు. వలసలను నిరోధం చట్టానికి తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకంను రద్దు చేయడానికి నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. కూలీల వేతనాలు ఇవ్వకపోవడం, పని ప్రదేశంలో సౌకర్యాలు కలిగించకపోవడం, పెరిగిన ధరలు కనుగుణంగా రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వకపోవడంతో కూలీలు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. గడ్డపారలు, పారలు, తట్టలు, మెడికల్ కిట్టు కూలీలకు అందుబాటులో ఉంచాలని, ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ లింకు పేరుతో లక్షలాది జాబ్ కార్డులను తొలగించడం అన్యాయం అన్నారు. కొలతలు లేకుండా ఎనిమిది గంటల పని చేయిస్తూ 2 వందల రోజులు పనిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారంలో శ్రద్ధ చూపాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై నీడతో యుద్ధం చేస్తుందని ఎద్దేవా చేశారు. కూలీల సమస్యలను పరిష్కరించి మెరుగైన సౌకర్యాలు కల్పించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. స్పందించిన కలెక్టర్ ఉన్నతాధికారులకు తెలియజేసి వేతన బకాయిలను ఇప్పించే ప్రయత్నం చేస్తామని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు ఉమ్మగాని సత్యం, జిల్లా నాయకులు పెరుమాళ్ల జానకిరామ్, ఆలకుంట్ల కొమరయ్య, ఐఎఫ్‌టీయూ నాయకులు భాస్కర్ రెడ్డి, దొడ్డ రాజు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల యాకయ్య పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ ప్రభుత్వం తడిసిన ధాన్యం, మక్కలు కొంటామని ప్రకటనలు గుప్పిస్తున్నా... ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలుపై లిఖితపూర్వక ఆదేశాలు ఇవ్వడం లేదని, మొక్కజొన్న పంట ఎక్కడా కొనుగోలు చేయలేదని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం రైతులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేయకపోవడంతో మొదట్లో రూ.2200 పలికిన మొక్క జొన్న ఇప్పుడు దళారులు రూ. 1,400 కొంటున్నారన్నారని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవినీతికి పాల్పడుతున్నారన్నారని, రైతు కష్టం సొమ్ము చేసుకుంటున్నారు. రైతుల పట్ల అధికారులకు, రైసు మిల్లులకు కొంతైనా సానుభూతి లేకపోవడం స్పష్టంగా కనపడుతున్నదని, తూకం వేయగానే రైతుకు ట్రక్సేట్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మిల్లర్లతో రైతులకు ఎటువంటి సంబంధం ఉండకూడదన్నారు. రైతుకు ఇచ్చిన ట్రక్సిట్ ఆధారంగానే డబ్బులు ఇవ్వాలన్నారు. కొనుగోలుకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు చేసి రైతులు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపాలని కోరారు. గతంలో రైతులకు రావాల్సిన డబ్బులకు తక్కువ వచ్చినవి. అప్పుడు ఆధారాలతో ఇచ్చిన ఏ ఒక్కరికి డబ్బులు ఇవ్వలేదని, ఇప్పుడు కూడా మిల్లర్లు కట్ చేస్తున్నారని, దీనిమీద విచారణ జరిపి బాధ్యులైన అధికారుల మీద, మిల్లర్ల మీద చర్యలు తీసుకొని రైతులకు తగ్గించిన డబ్బులను వెంటనే రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. మక్కలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయ్యాలని, పొలం మీదనే పంట రాని రైతులకు, కోసిన వంట కొనుగోలు కేంద్రాలకు రాకుండానే నష్టపోయిన రైతులకు, పంట తడిసి, తేమ పెరిగి, మొలకలు వచ్చిన పంటను ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని లేదా వర్షానికి తడిసిన ధాన్యాన్ని, మొక్కజొన్న పంటలకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయం ప్రకటించి, రుణాలను రీషెడ్యూల్ చెయ్యాలని, రుణ మాఫీ అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైతుల పట్ల నిర్లక్ష్యం చూపొద్దు : కాంగ్రెస్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇటీవల వచ్చిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారంలో కాని, ధాన్యం కొనుగోళ్ళలో కాని రైతుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుల పిన్నింటి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగజీ, రాష్ట్ర సమన్వయ కర్త గట్టయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులురాలు బడికె ఇందిరల ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో వారు మాట్లాడుతూ వడగళ్ళ వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించుటలో పైరవీలకు తావు లేకుండా పారదర్శకంగా అందించాలని కోరారు. ధాన్యం కొనుగోలు సందర్భంగా మిల్లర్లు దోపిడీలకు పాల్పడకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ శివ లింగయ్యకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుల ధర్మపురి శ్రీనివాస్, చింతకింది మల్లేశం, లోక్కుంట్ల ప్రవీణ్, ఎంపిటిపి గుగ్గిళ్ళ నర్సయ్య, కొమురయ్య, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

జనార్ధన్ సేవలు చిరస్మరణీయం : శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ (కాకతీయ)ప్రైవేట్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ పత్రికా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కడుదుల జనార్ధన్ సేవలు చిరస్మరణీయం అని తెలంగాణ (కాకతీయ) ప్రైవేట్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ (టిపిసియఎల్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస రెడ్డి అని తెలిపారు. జనార్ధన్ సంతాప సభలో శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జనార్ధన్ ఎందరో విద్యార్థిని,విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, జిల్లా సాధన ఉద్యమ మూలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని, జనార్ధన్ సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమ నిర్వాహకులుగా రాష్ట్ర కార్యదర్శి నీలం వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ అధ్యక్షుడు కుదురుపాక జనార్ధన్, పట్టణ కమిటీ అధ్యక్షుడు బానొతు మంగిలాల్, ప్రముఖులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎడ్లరమేష్, కౌన్సిలర్ యాళ్ల పుష్పలత, యువజన నాయకుడు యాళ్ళ మురళీధర్ రెడ్డి, లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు ప్రసాద్, శేఖర్, దయానంద్, నాగేందర్‌రావు, వీరన్న, మార్గదర్శి బిఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ్ కుమార్, వీరన్నయాకన్న, సుమన్ రమేష్, ప్రసాద్, చేపూరి వెంకన్న, యస్‌వి జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ ఉపేందర్, వికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బిక్కి వెంకటేశ్వర్లు, సర్పంచ్ రవి పాల్గొన్నారు. అసోసిఏషన్ తరుపున 26,000 రూపాయలు వారి పిల్లల కోసం సహాయం అందచేశారు. జనార్ధన్ భార్యకు గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగం ఇవ్వాలని శ్రీనివాస రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఉపాధి కూలీకి మెరుగైన వైద్యం చేయించాలి

నవతెలంగాణ-కొత్తగూడ

ఉపాధి హామీ పనుల్లో భాగంగా తేలుకాటుకు గురైన ఉపాధి హామీ కూలికి వెంటనే మెరుగైన వైద్యం అందించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్ డిమాండ్ చేశారు. మండలంలోని ఎదుల్లపల్లి గ్రామానికి చెందిన గజ్జి సాంబలక్ష్మి సోమవారం ఉదయం గ్రామంలోని దాన్వాయిగుట్ట సమీపంలోని ఏన్నం కుంట ప్రాంతంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న క్రమంలో తేలుకాటుకు గురైంది. విషయం తెలుసుకున్న ఏఐకేఎంఎస్ నాయకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి సాంబలక్ష్మికి ధైర్యం చెప్పారు. ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న చోట కూలీలకు రక్షణగా నీడ కోసం టెంట్లు, సేద తీరడానికి పరదాలు, మంచినీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లతో పాటు పని జరిగే ప్రదేశంలో తప్పనిసరిగా ఏఎన్ఎంను అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఉచిత హెల్త్ క్యాంప్ వినియోగించుకోవాలి

నవతెలంగాణ-గార్ల

భవన నిర్మాణ కార్మికుల కొరకు కార్మికశాఖ అధ్వర్యంలో ఈనెల16,17 తేదీలలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నూతన భవనం నందు నిర్వహిస్తున్న సిఎస్‌సి ఉచిత హెల్త్ క్యాంప్‌ను భవన నిర్మాణ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన అవగహన సదస్సులో ఆయన మాట్లాడుతూ జిల్లా సహాయ కార్మిక కమిషనర్ జగదీష్ కుమార్, సహాయ కార్మిక అధికారి రమేష్‌ల అదేశాల మేరకు జరుగుతున్న సిఎస్‌సి ఉచిత హెల్త్ క్యాంప్‌కు భవన నిర్మాణ సంక్షేమ బోర్డు కార్మిక శాఖ ద్వారా జారీ చేసిన కార్డు కలిగిన ప్రతి కార్మికునికి 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నారని ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రతి భవన నిర్మాణ కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ శ్రీన్న, మౌలానా, కె.వెంకన్న, లల్లు, యాదగిరి, బి.వెంకన్న, లాలు, మాధవరావు, వీరయ్య సత్యం, నరసింహారావు, నాగేశ్వరరావు, కాగితపు ఎల్లయ్య టి.రవీందర్, బి.సత్యం, వృకాస నాయకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

నవతెలంగాణ-గార్ల

శారీరక ధృఢత్వానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని కామేపల్లి జడ్పీటీసీ, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్ అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్‌కు సోమవారం ప్రవీణ్ కుమార్ సొంతంగా క్రికెట్ కిట్‌ను అందించి మాట్లాడారు. కాలాన్ని వృథా చేస్తూ విలువైన జీవితాన్ని నాశనం చేసు కోకుండా ఉన్నత లక్ష్యాన్ని ఛేదించడానికి నిరంతరం కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు టి.నవీన్, నాగరాజు, వెంకటేష్, శ్రీనివాస్, కార్తీక్, శంకర్, బద్రి, కోటేష్, నగేష్, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

వీవోఏల సమ్మెకు ప్రజానాట్యమండలి సంఘీభావం



నవతెలంగాణ-గార్ల

వీవోఏల సమ్మెపై ప్రభుత్వం స్పందించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివోఏల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా వివోఏల అధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 29వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో తెలంగాణ ఐకేపి ఉద్యోగుల సంఘం (సిఐటియు) అధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు ప్రజానాట్యమండలి సంఘిబావం తెలిపారు. సమ్మె పై ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి వివోఏల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు చింత ఎల్లయ్య, అలవాల రామకృష్ణ, వివోఏలు ఉమా, వినోద, వీరలక్ష్మి, చంద్రకళ, లక్ష్మీ కల్పన, శారద, స్వాతి, వెంకటలక్ష్మీ, రజనీ, స్వప్న పాల్గొన్నారు.

ఇంటి ముంగిట పంటను కొంటున్న రైతు ప్రభుత్వం

నవతెలంగాణ-సంగెం

రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే ఇంటి ముంగిట కొచ్చి మద్దతు ధరతో కొంటూ రైతుల పక్షాన నిలిచిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఎంపీపీ కందగట్ల కళావతి, జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల ఇంటి ముంగిళ్ళలో పండించిన పంటను ప్రభుత్వమే కొంటూ రైతుల పక్షాన నిలిచిన రైతు ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ కందగట్ల నరహరి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బాబు, వైస్ ఎంపీపీ బుక్కమల్లయ్య, కుంటపల్లి సర్పంచ్ కావటి వెంకటయ్య, ఎంపిటిసి మల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసునూరి సారంగపాణి, సహకార సంఘ డైరెక్టర్లు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : అయూబ్

నవతెలంగాణ-వరంగల్

అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని మహమ్మద్ అయుబ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా రైతుల బతుకు అగమ్య గోచరంగా మారింది. గిట్టుబాటు ధరలు లేని కారణంగా రైతులు ఎన్నో ఆశలతో పండించిన పంటను అమ్ముకోలేక వర్షాల నుండి కాపాడుకోలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టి రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని, రైతులకు పంటపై భరోసా కలిపించాలని, తరుగు లేకుండ దాన్యం కొనుగొలు చేయాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్, కిషన్ సేల్ అధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ముందు దర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన్ను రవి, జన్ను అదాం, గిన్నారం రాజు, జన్ను జీవన్, ప్రతాప్, వేణు, షేక్ పాష, తజమ్ముల్, సారంగం, కార్తికేయా, బండి సంతోష్, సాబీర్, పాషా పాల్గొన్నారు.

క్రీడలు మానసిక శారీరక ధృఢత్వానికి దోహదపడతాయి : వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ

క్రీడలు మానసిక శారీరక ఆరోగ్య ధత్వానికి దోహదపడతాయని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఓసిటీ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న సీఎం కప్-23 కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ ప్రావీణ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నేటి నుండి సెప్టెంబర్ 17 వరకు జరుగుతున్న ఈ క్రీడలలో 15 నుండి 36 సంవత్సరాల వయసు గల వారు అథ్లెటిక్స్, కబడ్డీ, కోకో, వాలీబాల్ తదితర క్రీడలలో పాల్గొననున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఈనెల 22,23 తేదీలలో జిల్లాస్థాయి పోటీలు ఉంటాయని అందులో గెలుపొందిన వారికి రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, క్రీడల అధికారిని ఇందిర పాల్గొన్నారు.

రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహానికి సీఎం కప్









కొత్తగూడ : తెలంగాణ క్రీడా సంబరాలలో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో చీఫ్ మినిస్టర్స్ కప్-23 క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ భారతి, మండల ప్రత్యేక అధికారి సురేష్, ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి హై స్కూల్ ప్రాంగణంలో సోమవారం వరంగల్ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, గ్రామ కార్యదర్శి ధర్మేందర్, ఇతర గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, ఇతర గ్రామాల కార్యదర్శులు, మండల నాయకులు, పీఈటీలు, మండలంలోని వివిధ గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలో విద్యోదయ స్కూల్ గ్రౌండ్‌లో సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కర్పూరపు శ్రీనివాస్,ఎమ్మార్వో డి ఎస్ వెంకన్న, సిఐ హతీరాం, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, ఎంపివో ఫర్వీన్,ఎంఈఓ రత్నమాల,సర్పంచ్‌లు మాదాసు అనంతలక్ష్మి రవి, ఎండి పాషా, శైలజ ప్రభాకర్,స్వాతి రమేష్,పంచాయతీ సెక్రటరీలు, క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : గిర్నిబావిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ఎంపీపీ కాట్ల కోమలాభద్రయ్య, నర్సంపేట ఏసిపి సంపత్ రావు సోమవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఎంఈఓ సత్యనారాయణ, ఎంపీవో శ్రీధర్ గౌడ్, ఎస్ఐ నవీన్ కుమార్, పిఏసీఎస్ చైర్మన్లు సుకిన రాజేశ్వరరావు, ఊరటి మహిపాల్, కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు రాంరెడ్డి, మల్లికార్జున్, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో సోమవారం మండలస్థాయి సీఎం క్రీడా పోటీలను ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి మండల ప్రత్యేక అధికారి సూర్యనారాయణ గేమ్స్ కన్వీనర్ ఎంపీడీవో శేషాద్రి తాసిల్దార్ యోగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్ మండల ప్రత్యేక అధికారి సూర్యనారాయణ,గేమ్స్ కన్వీనర్ అయినా ఎంపీడీవో శేషాద్రి, తహసిల్దార్ యోగేశ్వరరావు మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము, నెల్లికుదురు గ్రామ సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, ఏఎస్ఐ యాకయ్య ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం ఆరుద్ర వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి కొచ్చర్ల వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు ఇమామ్, బిక్షపతి, కిషన్,పిఆర్‌టియు మండల అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి,నాయకులు బొల్లు లింగమూర్తి పాల్గొన్నారు.

దంతాలపల్లి: సీఎంకప్ క్రీడలను ప్రారంభించిన ఎంపీపీ ఉమా మల్లారెడ్డి సోమవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగమణి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎస్సై జగదీష్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మల్లారెడ్డి ఎంపీటీసీ నెమ్మది యాకయ్య, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు పెండ్యాల నరేష్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ గుర్రాల రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్భాటం ఎక్కువ..? క్రీడాకారులు తక్కువ..?

నవతెలంగాణ-సంగెం

ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రభుత్వం 15,16,17 తేదీలలో చేపడుతున్న సీఎం క్రీడాకప్ ఆటల పోటీలలో ఆర్భాటం ఎక్కువగా కనిపించినప్పటికీ, ఆటలాడే క్రీడాకారులు తక్కువనే అగుపిస్తున్నారు. అధికారులు క్రీడాకారులను సమన్వయంతో సమీకరించకపోవడం ఒక విషయం అయితే, మండు వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతల మధ్య ఆటలాడకపోవడమే మంచిదనేది రెండో విషయం. అందుకు నిదర్శనంగా మొదటి రోజునై సోమవారం ఎంపీపీ కందగట్ల కళావతి, జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో క్రీడా పోటీలను ప్రారంభించారు. పోటీలలో 18 విభాగాల్లో ఆడించే అవకాశం ఉన్నప్పటికీ ఐదు విభాగాల్లో సీఎం కప్-23ను మండలంలో అధికారులు నిర్వహిస్తున్నారు. కనీసం ఒక్కొక్క విభాగంలో ఒక్కొక్క టీం కూడా రాకపోవడం నిరాశకు గురయ్యే సందర్భం. ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం వ్యయానికి ఓర్చి ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తుంటే క్రీడాకారులు రాకుండా ఆటల పోటీలు ఎలా నిర్వహిస్తారనేటువంటిది హాస్యాస్పదంగా ఉంది. క్రీడాకారుల కంటే అక్కడికి ప్రజా ప్రతినిధులు, అధికార ఘనమే ఎక్కువ గా ఉంది. ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరేనా..? క్రీడాకారులను సమీకరించకపోవడం అధికారుల సమన్వయ లోపంలా కనిపిస్తుంది. మరో ప్రక్క 40-44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు మండుతుంటే ఈ మండువేసవిలో ఆటలు ఏమిటనేది మరో ముక్కున వేలు వేసుకునే సమస్య..? ప్రభుత్వం పెట్టే ఖర్చుకు తగ్గట్టు క్రీడాకారులు పాల్గొననప్పుడు ఎందుకు ఈ ఆర్భాటం..? ప్రజా ప్రతినిధుల ఉరుకులాట..? అధికారుల వెంపర్లాట..? అని ప్రజలు నెత్తి గోక్కుంటున్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : మండలకేంద్రంలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో తెలంగాణా క్రీడా సంబరాల పురస్కరించుకుని మండల స్పోర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో సీఎం కప్-23 పోటీలను ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ పూల్ సింగ్, ఏసీపి రఘుచందర్, సీఐ రాఘవేందర్, క్రీడా నిర్వహకులు గిరెడ్డి ప్రమోద్ రెడ్డి, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

పాలకుర్తి : సీఎం ట్రోఫీ క్రీడలను మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్ క్రీడాకారులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో సోమవారం సీఎం కప్-23 ఉత్సవాలను ఎంపీపీ లునావత్ కమల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కోఆప్షన్ సభ్యులు సర్వర్, స్థానిక సర్పంచ్ మాలతి, ఎంపీటీసీలు మాడుగుల రాజు, బొట్ల మహేంద్ర, తహసిల్దార్ కోమి అజ్మీరా, ఎంపీఓ పాక శ్రీనివాస్,నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, మోడల్ స్కూల్ హెచ్ఎం గణేష్ కుమార్, ఏపీఓ సుశీల్ కుమార్, పీఈటీలు,పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రాయపర్తి: మండల కేంద్రం శివారులోని రాయపర్తి క్రీడా ప్రాంగణం, తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల ఆశ్రమ పాఠశాల, కళాశాలలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్, తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపీడీఓ గుగులోత్ కిషన్ నాయక్, ఎస్సై బండారి రాజు, ఎంపిఓ తుల రాంమోహన్, ఏపీఓ కుమార్, ఏపీఎం అశోక్, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, నోడల్ ఆఫీసర్ గారె కృష్ణమూర్తి, సర్పంచులు గారె నర్సయ్య, గోవర్ధన్ రెడ్డి, కోదాటి దయాకర్ రావు, సుమతి యాదవ రెడ్డి, చెడుపాక కుమారస్వామి, సజ్జన్, ఎంపీటీసీ ఐత రాంచందర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : మండల కేంద్రంలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ గ్రౌండ్స్ నందు నిర్వహించే సీఎం కప్-23 పోటీలను ఎమ్మెల్యే రాజయ్య, స్థానిక ఎంపీపీ మండల స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ చిట్ల జయశ్రీఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.మండల స్థాయిలో కబడ్డీ, ఖో ఖో,వాలీబాల్‌లో ప్రథమ బహుమతిగా పదివేలు, ద్వితీయ బహుమతిగా ఐదు వేల రూపాయలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్ల ఉపేందర్ రెడ్డి ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతోష్, మల్లిఖార్జున్, అంజయ్య, డాక్టర్ కరుణాకర్, కిష్టయ్య, మండల పార్టీ సమన్వయకర్త బొల్లంపల్లి నాగేందర్, దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఋషిగంపల ఆంజనేయులు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

గార్ల : మండంలోని మర్రిగూడెం గ్రామం సమీపంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర మిని స్టేడియంలో సీఎం కప్ క్రీడీ పోటీలను ఎమ్మెల్యే బానోతు హరిప్రియ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్, రత్నావత్ శంకర్,ఎస్సై బానోత్ వెంకన్న, ఎంపిడివో రవీందర్, పంచాయతీ కార్యదర్శులు కుమార స్వామి, రాజేందర్, సిబ్బంది రాజేష్, శివ, బిఆర్ఎస్ నాయకులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, పానుగంటి రాధాకృష్ణ, మీగడ శ్రీను, అమర్ చంద్,వెంకటేష్ తదితరులు ఉన్నారు.

తొర్రూరు : గ్రామాల్లో ఉన్న క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఎంపీపీ తూర్పాటి చిన అంజయ్య అన్నారు. సోమవారం స్థానిక హై స్కూల్ ఆవరణలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగేంద్రప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్, మున్సిపల్ ఏఈ రంజిత్, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, మండల వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, షాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు గుగులోత్ శంకర్, గజానంద్, మండల కోఆప్షన్ అంకుస్,పిఈటి శ్రీనివాస్, సురేందర్,విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ ఆటల పోటీలను ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తహశీల్దార్ రమేష్ బాబు, ఎస్సై రాజు, ఏపీఎం నరేంద్ర కుమార్, ఎంపీఓ సత్యనారాయణ, ఎంపీటీసీ ఏదునూరు శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీరామ్ రాము, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, సీసీ సుజాత, బోనగిరి లింగమూర్తి, సుంకరి అంజయ్య, వెంకటేష్, చెరుకు యాకయ్య, ఏదునూరు సమ్మయ్య, జాటోత్ హేమని, కృష్ణ, పీఈటీలు శ్రీనివాస్, గీతా, వెంకన్న, క్రీడాకారులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : వరంగల్ నగరంలోని ఓ సిటీ ఇండోర్ స్టేడియంలో చీఫ్ మినిస్టర్ కప్ 2023 క్రీడలను సోమవారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని, వారికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా తోడుగా ఉండి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వస్కుల బాబు, ఓని స్వర్ణలత భాస్కర్, జిల్లా స్పోర్ట్స్ అధికారులు క్రీడీకారులు పాల్గొన్నారు.










విద్యుద్ఘాతంతో చెలరేగిన మంటలు
20 వేల రూపాయల ఆస్తి నష్టం

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని ముత్తారంలో విద్యుద్ఘాతంతో మంటలు చెలరేగడంతో 20వేల ఆస్తి నష్టం వాటిల్లిందని మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం విద్యుత్ స్తంభంపై మంటలు చెలరేగడంతో పశుగ్రాసంతో పాటు విద్యుత్ మోటారు వైరు కాలిపోయిందన్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన జరిగిందని ఉపేందర్ రెడ్డి ఆరోపించారు. ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-పాలకుర్తి

మతిస్థిమితం లేని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మండలంలోని వల్మీడీలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వల్మిడి గ్రామానికి చెందిన కోటి కంటి ఈశ్వరమ్మ ఎల్లగౌడ్ దంపతుల కుమారుడు జంపన్న (28) గత కొంతకాలంగా మతి స్థిమితం కోల్పోయి బాధపడుతున్నాడని తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో జంపన్న ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడి తండ్రి తెల్లగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని శవ పంచనామా అనంతరం మృత దేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు.

రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పై రోడ్డు ప్రమాదం - ఇద్దరి పరిస్థితి విషమం

నవతెలంగాణ-జనగామ

జనగామ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరి వ్యక్తులను ఎదురుగా వస్తున్న స్కోడా కార్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో జనగామ పట్టణ కేంద్రం బీరప్ప గడ్డకు చెందిన నారగోళ్ల విక్రమ్,ఆరేళ్ల సారయ్యలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం వీరిని స్థానిక ప్రభుత్వ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరిద్దరి పరిస్థితి తీవ్ర విషయంగా ఉందని వైద్యులు తెలిపారు. అతివేగంగా వచ్చి అదుపుతప్పి గుద్దిన కారు డ్రైవర్ ప్రమాద సంఘటన నుండి పరారయ్యాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.





నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సీఎం కప్ పోటీలు

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-సుబేదారి

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం కప్ -2023 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ - 2023 మండల స్థాయి క్రీడా పోటీలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించడంతో పాటు వారిని నైపుణ్యాన్ని వెలికితీయాలానే ఉద్దేశ్యంతో సీఎం కప్ 2023 కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ మండల స్థాయి పోటీలు మే 15 నుండి 17 వరకు మూడు రోజులు నిర్వహించబడుతున్నాయని అన్నారు. మండల స్థాయి విజేతలకు 15 వేల రూపాయలు బహుమానంగా అందించ బడుతుందన్నారు.

ముందుగా మండల స్థాయిలో మూడు రోజులపాటు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తారు. అక్కడా ప్రతిభ చూపితే రాష్ట్ర స్థాయిల్లో అవకాశం కల్పిస్తారని వెల్లడించారు. గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు సీఎం కప్ చక్కటి వేదిక అవుతుందని అన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. మండలస్థాయిలో ఎంపీపీ చైర్మన్‌గా, ఎంపీడీవో కన్వీనర్‌గా నిర్వహించే పోటీలలో తహసీల్దార్, ఎంఈవో, ఎస్ఐ, మున్సిపల్ కమిషనర్లు సభ్యులుగా ఉంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, డీసీపీ అబ్దుల్ బారి, జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్ ,డీ ఈ వో అబ్దుల్ హై ,ఐ డి ఎమ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలు శరీర దారుధ్యానికి ఎంతో మేలు

నవతెలంగాణ-టేకుమట్ల

క్రీడలు ఆడటం వలన శరీర దారుధ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెలిశాల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన సీఎం కప్ క్రీడలను ఎమ్మెల్యే గండ్ర ప్రారంభించారు. ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆట ఆడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణం ఏర్పాటు చేసుకొని యువత క్రీడలు ఆడుకోవాలని ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ పేరిట క్రీడలను నిర్వహించడం జరుగుతున్నదన్నారు. మండలంలోని యువతి యువకులు మండలంలో జరిగే మూడు రోజుల క్రీడ పోటీలలో అందరూ పాల్గొనాలన్నారు. ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు క్రీడలు ఆడుకోవాలని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున మధ్యాహ్నం ఎలాంటి క్రీడలు నిర్వహించకూడదన్నారు. క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులకు మంచినీరు, స్నాక్స్, రాత్రిపూట లైటింగ్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, ఎంపీడీవో అనిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి, ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, సర్పంచ్ చింతలపల్లి విజయస్వామి రావు,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు,యువజన నాయకులు పాల్గొన్నారు.



తక్షణమే రోడ్డు విస్తరణ పనులు ఆపాలి


కలెక్టర్‌కు కమలపూర్ రైతుల విజ్ఞప్తి

నవతెలంగాణ-సుబేదారి

అక్రమంగా నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులను తక్షణమే ఆపాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు కమలపూర్ రైతులము విజ్ఞప్తి చేశామని బాధిత రైతు ఒస్కుల అనిల్ కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు. వినతిపత్రం లో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా మా పట్టా భూముల నుండి రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న పనులను వెంటనే నిలిపివేయాలని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ గ్రామం ,మండలం ఎస్సీలకు చెందిన తమకు వ్యవసాయమే ప్రధాన వత్తి అన్నారు. ఉన్న కొద్దిపాటి భూమిని సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని పేర్కొన్నారు. ఈ భూముల నుండి అక్రమంగా రోడ్డు విస్తరణ పనులు చేస్తా ఉన్నారు. తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా భూ సేకరణ చేయకుండా నష్టపరిహారం చెల్లించకుండా అక్రమంగా, రోడ్డు కాంట్రాక్టు అధికారులు కమలాపూర్ నుండి హెచ్‌పీసీఎల్ గ్యాస్ ప్లాంట్ మీదుగా రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారన్నారు. వాటిని వెంటనే ఆపివేయాలన్నారు. గతంలో చాలాసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ విస్తరణ పనుల వల్ల పట్టా భూమి కోల్పోవడంతో ఉపాధి లేకుండా పోతున్నదని, తాము రోడ్డున పడే అవకాశం ఉన్నదన్నారు రోడ్డు విస్తరణ పనులు తక్షణమే నిలిపివేసి తమకు తగిన న్యాయం చేయాలని కోరారు. కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు విచారణ జరిపించాలని ఆదేశించారు. వస్కుల సునిల్ కుమార్,అనిల్ కుమార్, రవి,చిరంజీవి, మమత, కుమార స్వామి, ప్రసాద్, మొగిలి, మనోజ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ ర్యాంకర్ వర్షితానందుకు ఎమ్మెల్యే సన్మానం

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండల కేంద్రానికి చెందిన ఎలుకరాజు సదానందం కూతురు వర్షితానందు ఇటీవల జరిగిన ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాలలో రాష్ట్ర స్థాయి లో రెండవ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సోమవారం హసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో వర్షితానందును సన్మానించి అభినందించి మాట్లాడారు. ఇంటర్ ఫలితాలలో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి 2వ ర్యాంకు సాధించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, జెడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, ఎంపీపీ కేతపాక సునితరాజు, మార్కెట్ డైరెక్టర్లు చకిలం రాజేశ్వర్‌రావు, వీసం సురేందర్‌రెడ్డి, నాయకులు పిట్టల కుమారస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ నేదునూరి కుమారస్వామి, వీసం రవీందర్‌రెడ్డి, నంది శ్రీనివాస్, గౌరిశెట్టి క్రిష్ణమూర్తి, బోడ యుగందర్, తదితరులు పాల్గొన్నారు.

యువతపైనే దేశ భవిష్యత్తు...

ఎమ్మెల్యే డాక్టర్ కొండ రాజయ్య

నవతెలంగాణ-ధర్మసాగర్

దేశ భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కొండ రాజయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ మంత్రిత్వ శాఖ ద్వారా తెలంగాణ క్రీడా సంబురాలలో భాగంగా మండల స్పోర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి 17 వరకు మండల స్థాయి లో నిర్వహించే సీఎం కప్-2023 మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. మండల స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ నిమ్మ కవిత రెడ్డి, ఎంపీడీవో జోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ నెల 15 నుండి 17 వరకు మండల స్థాయిలో ఈ నెల 22 నుండి 24 వరకు జిల్లా స్థాయిలో 28 నుండి 31 వరకు రాష్ట్రస్థాయిలో సీఎం కప్-2023 క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సీఎం కప్-2023 లో భాగంగా మండల స్థాయిలో అథ్లెటిక్స్,ఫుట్బాల్, కబడ్డీ,ఖో-ఖో,మరియు వాలీబాల్ ఐదు రకాల క్రీడలలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోనే సీఎం కప్ పేరిట క్రీడలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈనెల 29 న హైదరాబాదులో ఎల్బీ స్టేడియంలో అంగరంగ వైభవంగా తెలంగాణ క్రీడ సంబరాలను ప్రభుత్వం నిర్వ హిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు ల్,ముఖ్య నాయకులు,నియోజకవర్గ కోఆర్డినేటర్స్, మండల కోఆర్డినేటర్స్, సంబంధిత శాఖల అధికారులు-ఉద్యోగులు, క్రీడాకారులు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

'కళాశాలలో చేరండి' కరపత్రం ఆవిష్కరణ

విద్యా రంగంలో విన్నూత్నమైన సేవలను ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మసాగర్ అందిస్తున్నదని ఎమ్మెల్యే అన్నారు. కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధర్మసాగర్ కళాశాలలో చేరండి కరపత్రాన్ని అయన ఆవిష్కరించారు. ప్రతిభగల రెగ్యులర్ అధ్యాపకులతో సాధారణ విద్యార్థులను ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత చెందిస్తున్నారని అన్నారు.ఇంటర్ విద్య తో పోటీ పరీక్షల



ఉచిత శిక్షణ,ఉన్నత విద్య కు సహాకారం ఇస్తున్నారని అన్నారు. భారత రక్షణ రంగ సహాయ విభాగంలో యన్‌సిసి ఉన్న ఏకైక కళాశాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్నారు. కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత విద్య ఉపాధి అవకాశాలు ఎన్నో పొందారని గుర్తు చేశారు.కళాశాల మౌలిక సౌకర్యాల కల్పనకు పదిలక్షల రూపాయను మంజూరి చేస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ధర్మసాగర్ వేలేరు మండల పౌర సమాజం, ఉపాధ్యాయులు ఒక ఉద్యమంలా విద్యార్థులను తమ కళాశాలలో చేర్పాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డిసిపి అబ్దుల్,ఎంపిపి కవితా రెడ్డి ,సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ చంద్ర,యమ్ పి డి ఓ జవహర్ రెడ్డి ,అధ్యాపకులు కనకయ్య కరుణాకర్ జ్యోతి బాబురావు రాములు గోపాల కష్ణ ప్రభాకర్ గణేష్ మంజుల పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాల అభివద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించిన ఏకైక ముఖ్యమంత్రి చంద్ర శేఖర్‌రావు అని భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి అన్నారు. సోమవారం చిట్యాల మండలంలోని లక్ష్మీపురం తండ గ్రామంలో గ్రామ ప్రజలందరూ మమేకమై ఏర్పాటు చేసుకున్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గ్రామ ప్రజాప్రతినిధుల ఆహ్వానం మేరకు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణం కోసం తమ వంతు సహాయంగా ఎమ్మెల్యే 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణం కోసం మరింత ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటున్న భక్తాంజనేయ స్వామి వారి దివ్య ఆశీస్సులు గ్రామం పైన ఈ నియోజకవర్గం పైన ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నో ఆలయాలను అభివద్ధి చేసుకుంటూ దేశానికే తలమానికంగా నిలుస్తున్నామని తెలిపారు. అందులో యాదగిరి లక్ష్మీనరసింహస్వామి,



వేములవాడ రాజరాజేశ్వర స్వామి,కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయాలకు సీఎం ప్రత్యేక దృష్టిని పెట్టి నభూతో అన్నట్టుగా అభివద్ధి చేశారని తెలిపారు రానున్న రోజుల్లో ఆలయాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నాయకత్వంలో ప్రత్యేక శోభను సంతరించుకుంటాయని ఆశాభావం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి జెడ్పిటిసి గొర్రె సాగర్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

క్రీడా రంగం అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీఠ

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు వారిలో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు సీఎం కేసీఆర్ సీఎం కప్-2023 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. హసన్ పర్తి మండలం కేంద్రంలోనీ జిల్లా పరిషత్ సెకండరీ బాలుర/బాలికల పాఠశాల అవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్-2023 మండల స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించడంతో పాటు వారిని నైపుణ్యాన్ని వెలికితీయాలానే ఉద్దేశ్యంతో సీఎం కప్-2023 కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ముందుగా మండల స్థాయిలో మూడు రోజులపాటు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. అక్కడా ప్రతిభ చూపితే రాష్ట్ర స్థాయిల్లో అవకాశం కల్పిస్తారని వెల్లడించారు. గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు సీఎం కప్ చక్కటి వేదిక అవుతుందన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని రాష్ట్ర



స్థాయిలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామక్రిష్ణ, ఎంఈఓ రాంకిషన్‌రాజ్, ఏపీఎం ఆకుల ప్రభాకర్, ఏపీఓ విజయలక్ష్మీ, హెచ్‌ఎం కుమార్, ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, ఎంపీపీ కేతపాక సునితరాజు, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్, రైతు సమితి మండల కన్వినర్ అంచూరి విజయ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మెన్ జక్కు రమేష్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు వీసం సురెందర్‌రెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వల్లాల శ్రీకాంత్‌గౌడ్, నంది శ్రీనివాస్, నాయకులు, క్రీడాకారులు తదితరులుపాల్గొన్నారు.

కబ్జాకు గురైన ప్రభుత్వ భూములు కాపాడాలి

39 సర్వే నంబర్ భూమిని స్వాధీనం చేసుకోవాలి

23 ఎకరాల్లో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలి

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి రొయ్యలరాజు

నవతెలంగాణ-హసన్‌పర్తి

కోట్ల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు అన్నారు. సోమవారం మండలంలోని చింతగట్టు పరిధిలో ప్రభుత్వ భూమిని పార్టీ ప్రతినిధి బందం నిరుపేదలతో కలిసి సందర్శించి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు మాట్లాడుతూ... చింతగట్టు పరిధిలో సర్వే నెంబర్ 39 లో 23 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యక్రాంతం అయిందని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాకు పాల్పడ్డారని తెలిపారు. కోట్ల విలువైన భూముల్ని పరిరక్షించాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. 23 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించేందుకు శాటిలైట్ సర్వే నిర్వహించి హద్దులను నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఆ భూముల్లో ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని



ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ భూముల రక్షణకు తమ పార్టీ పోరాటం చేస్తుందని, నిరుపేదలకు భూమిని పంచేవరకు పేదలను సమీకరించి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోల్కొండ కుమార్, దామెర సుదర్శన్, బ్రాంచి కార్యదర్శులు ఆకునూరి జగన్, కడారి కిరణ్, ప్రమీల, స్వరూప, ఇందిరా, ప్రజా సంఘాల నాయకులు, గ్రామానికి చెందిన నిరుపేదలు తదితరులున్నారు.

నైపుణ్యత కలిగిన విద్యార్థులు అవసరం

నవతెలంగాణ-కాజీపేట

దేశ అభివద్ధికి నైపుణ్యత కలిగిన విద్యార్థుల అవసరం ఎంతో ఉందని నిట్ వరంగల్ డైరెక్టర్ విద్యాధర సుబుధి అన్నారు. జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ నందు పలు కళాశాల కు చెందిన 60 మంది మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు వారం రోజులు సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిట్ వరంగల్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి, రిజిస్ట్రార్ గోవర్ధన్ రావు, సీమెన్స్ సెంటర్ సీఈవో ప్రొఫెసర్ కష్టానంద్, సీమెన్స్ సెంటర్ డిప్యూటీ సీఈవో ప్రొఫెసర్ శ్రీనివాసరావు హాజరయ్యారు. మొదటగా ప్రొ శ్రీనివాస్ రావు, కష్టానంద్ సీమెన్స్ సెంటర్ స్థూలదష్టి తెలియజేసారు. వరంగల్ కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, హుజూరాబాద్‌లోని కమలా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్‌లోని ఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి వచ్చిన 60 మంది మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. నిట్ వరంగల్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ దేశానికి నైపుణ్యం కలిగిన వ్యక్తులు



అవసరమన్నారు. శిక్షణలో చురుగ్గా పాల్గొనాలని, చివరి సంవత్సరం ప్రాజెక్టులను రూపొందించడానికి అనేక అంశాలు నేర్చుకోవచ్చు అన్నారు. విద్యార్థులు ప్రతిష్టాత్మకంగా ఉండాలని, ఉద్యోగాలు ఇచ్చేవారుగా మారాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీకాంత్, ప్రొఫెసర్ రవి కుమార్, ప్రొఫెసర్ గిరిధర్ విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలు నేటి నుండి ప్రారంభం

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో మంగళవారం నుండి ప్రారంభమయ్యే సీఎం కప్ క్రీడలను నిర్వహించేందుకు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందున్న క్రీడ మైదానాన్ని సోమవారం స్థానిక ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్ ఆధ్వర్యంలో శుభ్రపరచడం జరిగింది. నేటి నుండి క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఒక్కొ క్రీడకు 5016 బహుమతి ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. బహుమతి ప్రధానం చేసేందుకు స్థానిక నాయకులు ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, నడి కూడ సర్పంచ్ ఊర రవీందర్రావు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దూరిశెట్టి చంద్రమౌళి, జడ్పిటిసి కొడపాక సుమలత కరుణాకర్, వైస్ ఎంపీపీ చంద కుమారస్వామి, నడికుడ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివరెడ్డి, ఒక్కొక్కరు 5016 రూపాయలు క్రీడలలో పాల్గొన్న విజేతలకు ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎస్సై శివకష్ణ, ఎం పి ఓ అఫ్జల్, పంచాయతీ కార్యదర్శులు సందీప్, ఫీల్డ్ అసిస్టెంట్ నీరటి రాములు, క్రీడాకారులు పాల్గొన్నారు.



మార్కెట్ కార్యదర్శికి కిషన్‌రావు శుభాకాంక్షలు

నవతెలంగాణ-పరకాల

పరకాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా నూతనంగా వచ్చిన జీవన్ కుమార్‌ను సోమవారం తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు వరికేల కిషన్ రావు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ నూతనంగా వచ్చిన మార్కెట్ కార్యదర్శి కి రైతుల మొక్కజొన్న కొనుగోలు గురించి చర్చించడం జరిగిందని, రైతులకు న్యాయం చేయాల్సిందిగా సూచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు నర్సింగరావు, హమాలి సంఘ నాయకులు లంకదాసరి అశోక్,రైతు సంఘ నాయకులు దగ్గు విజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

వైస్ ప్రెసిడెంట్‌గా పింగిళి రమేష్‌రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి



బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బ్యాట్) వైస్ ప్రెసిడెంట్‌గా కిట్స్ వరంగల్ ప్రొఫెసర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ పి.రమేష్ రెడ్డి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్‌రెడ్డి తెలిపారు. బ్యాట్‌కి అనుబంధంగా ఉన్న వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ (డబ్ల్యుడీబీఏ)కి ప్రొఫెసర్ పింగళి రమేష్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి, డబ్ల్యుడీబీఏ జనరల్ సెక్రటరీ, కిట్స్ వరంగల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ పి.రమేష్‌రెడ్డిని బ్యాట్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన సందర్భంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డబ్ల్యుడీబీఏ అధ్యక్షులు డాక్టర్ ఎస్.రమేష్ కుమార్, కోశాధికారి డి.నాగకిషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డాక్టర్ యమ్.శ్రీనివాస్ రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, డబ్ల్యుడీబీఏ సభ్యులు ఆర్.శ్యామ్, శ్రీధర్, కె.రమేష్, కె.రాజేందర్, కష్ణవేణి, వెంకట్, దిలీప్, హన్మంత రావు, బేబీ శైలజ, ప్రసాద్, శ్రీధర్ కుమార్, జితేందర్, రమేష్, కిట్స్ వరంగల్ ఫ్యాకల్టీ, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంధాలయానికి పుస్తకాలు వితరణ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



హనుమకొండ జిల్లా కేంద్ర గ్రంధాలయానికి పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న గ్రంథ పాఠకులకు, గ్రూప్ వన్, టూ, త్రీ, ఫోర్, గురుకుల ఉపాధ్యాయ పరీక్షలు, వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగం పడే సుమారు రూ.18000 విలువైన పుస్తకాలను జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ అసోయేషన్ అధ్యక్షులు డిఆర్డిఓ అధికారి శ్రీనివాస్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రంథపాటలకు ఎంతో ఉపయోగకరమైన పుస్తకాలు వితరణ చేసినందుకు డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ అసోయేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ శ్రీనివాస్ కుమార్, డిస్ట్రిక్ట్ మైనార్టీ ఆఫీసర్ ఎం శ్రీను, అడిషనల్ డిఆర్డిఓ ఆఫీసర్ రవి, ఈడిఎస్సి, కార్పొరేషన్ ఆఫీసర్ మాధవి లత, డి ఆర్ డి ఓ సిబ్బంది స్వామి, సజన్, ఉమ్మడి వరంగల్ మాడ్రన్ పెంటాథ్లాన్ అధ్యక్షులు కందుల సజన్ అదేవిధంగా గ్రంధాలయ సిబ్బంది డిప్యూటీ లైబ్రరీన్ గ్రేడ్ -1 ఆఫీసర్ కరుణకుమారి, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, రాజేష్, గ్రంధాల సిబ్బంది గ్రంథ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

మత్తడి కాలువ పనులను మున్సిపల్ కమిషనర్ పరిశీలన



నవతెలంగాణ-పరకాల

పరకాల పట్టణ మున్సిపల్ 9వ వార్డ్ పరిధిలోని దామెర చెరువు మత్తడి కాలువ పనులను పరకాల మున్సిపల్ కమిషనర్ టి. శేషు మున్సిపల్ పాలకవర్గంతో పరిశీలించారు. మున్సిపాలిటీ కమిషనర్ శేషు మాట్లాడుతూ కాలువకు అనుకోని వున్న ఇండ్ల,ప్రహరి గోడలు అడ్డుగా వుండటం వలన కాలువ పనులకు అంతరాయం కలుగుతుందని, ఇంటి యజమానులు స్వచ్చందంగా సహకరిస్తే పనులు త్వర త్వరగా పూర్తిచేయటం జరుగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత రామకష్ణ , వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి , ఏఈ వంశీ, స్థానిక వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి పాల్గొన్నారు.

వడదెబ్బతో ఉపాధి కూలి మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

వడదెబ్బతో ఉపాధి హామీ కూలి మృతి చెందినట్లు సర్పంచ్ జనగాం ధనలక్ష్మీకిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనుల కోసం వెళ్లిన ముస్కు పెంటు వడదెబ్బతో అనారోగ్యానికి గురికాగా ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి లభించే ఆర్థిక సహాయం తక్షణమే అందేవిధంగా చూస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు.



హెల్త్ సబ్ సెంటర్ పనులు ప్రారంభం

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని కనిపర్తి గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించబోతున్న హెల్త్ సబ్ సెంటర్ పనులకు సోమవారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి హాజరై శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. కనిపర్తి, రాయపల్లి,నాగుర్లపల్లి గ్రామ ప్రజల సౌకర్యం హెల్త్ సబ్ సెంటర్‌ను నిర్మించబోతున్నామని ఆయన తెలిపారు. పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కరోనా కష్టకాలంలో హెల్త్ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవలు అందించారని వారి సేవలు అభినంద నీయమని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యం విద్య వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. అనంతరం,రంగయ్యపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బీఆర్ఎస్ క్రియాశీలక కార్యకర్త రేసోజు బ్రహ్మాచారి కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ రూ.2 లక్షల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మిరవి, జెడ్పిటిసి విజయ సర్పంచులు బూడిద సుధాకర్, తిరుపతిరెడ్డి దాసరి నారాయణరెడ్డి సంతోష్ దగ్గు సంధ్య వెంకటేశ్వరరావు, వైద్యాధికారి హిమబిందు, జిల్లా కోఆప్షన్ సభ్యులు రహీం, టీఆర్ఎస్ రేగొండ, గొరి కొత్తపల్లి మండలల అధ్యక్షులు రాజేందర్ సంతోష్ నాయకులు బిక్షపతి రాజు రజినీకాంత్ నరేష్ సంపత్ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'కార్యకర్తలే' కాంగ్రెస్‌కు 'బలం బలగం'

ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-మంగపేట



కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం బలగమని ఏఐసీసీ మహిళా కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. సోమవారం మండలంలోని కోమటిపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కారుపోతుల నర్సయ్య గౌడ్ కుమారుడు మణివర్మ వివాహ రిసెప్షన్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని మాచిరెడ్డి వెంకట్ రెడ్డి నివాసంలో మండల పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, కాంగ్రెస్ ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్యల అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ఫలితాలు ప్రారంభమయ్యాయని యాత్ర అనం తరం జరిగిన హిమాచల్ ప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభంజనమే నిదర్శణమన్నారు. త్వరలో తెలంగాణ, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం తధ్యమన్నారు. కర్నాటక ఫలితాలతో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ బేంబేలెత్తుతున్నదని కొత్త పొత్తులు ఎత్తులకు తెరలేపుతూ అక్రమార్జనతో అధికారంలోకి వచ్చేందుకు పావులు కదుపుతున్న దన్నారు. కేసీఆర్ ఎన్ని ఎత్తులు వేసినా వేల కోట్లు ఖర్చు చేసినా తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకునేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పూజరి సురేందర్ బాబు, అయ్యోరి యానయ్య, ఆదినారాయణ, యంపల్లి సమ్మయ్య, మహిబూబాన్, చాద మల్లయ్య, వెంకట్ రెడ్డి, దామెర సారయ్య, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, నర్రా కిషోర్, ఇస్సార్ ఖాన్, గాదె శ్రావన్ కుమార్, భగవాన్ రెడ్డి, జగదీశ్వర్, పొదెం నగేష్, పెద్ది నర్సింహారావు, మురుకుట్ల నరేందర్, కోడెల నరేష్, నాగేంద్రబాబులు పాల్గొన్నారు.

'త్వరలో పండుగ సాయన్న విగ్రహాల ఆవిష్కరణ'

నవతెలంగాణ -మహాముత్తారం

మంథని నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో బహుజన వీరుడు మహబూబనగర్ జిల్లాకు చెందిన పండుగ సాయన్న విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాలు త్వరలో ఉంటాయని ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇంచార్జీ అట్టెం రమేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. దక్షిణ తెలంగాణ లో భూస్వాములు,అగ్ర వర్గాల ధాన్యాన్ని, ధనాన్ని పేద ప్రజలకు అందేలా చేసిన గొప్ప వీరుడు పండుగ సాయన్న అన్నారు. అగ్ర వర్గాలు కుట్ర పన్ని పండుగ సాయన్న అతి కిరాతకంగా హతమార్చి తల ను ఒక దగ్గర, శరీర భాగాల ను మరో దగ్గర వేశారన్నారు. తర్వాత ప్రజలు మహా బూబనగర్ లో సాయన్న గుడి కట్టారన్నారు. ఇప్పటికీ పండుగ సాయన్న కథలు ఉమ్మడి మహా బూబనగర్ , రంగారెడ్డి జిల్లా అనేక గ్రామాల్లో చెబుతుంటారన్నారు. అలాంటి మహనీయుడి విగ్రహా ఆవిష్కరణలు చేయడం సంతోషం అన్నారు.

ఎంపీపీకి పలువురి పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు తండ్రి చింతలపల్లి నర్సింగరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే సోమవారం దశదిన కర్మ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు,పాత్రికేయులు హాజరై మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహమూర్తి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కర్రు నాగయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య,స్థానిక సర్పంచ్ విజయ నాగేశ్వర్ రావు, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, తిరుపతి రావు, నాయకులు భోగే మల్లయ్య,మాధవరావు, రామారావు, ఐజేయు భూపాలపల్లి జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి శనిగల లక్ష్మన్, మేనం సతీష్, గ్రామీణ వైద్యులు దేవి భూమయ్య, జంబోజు రవి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన భరత్ ఈనెల 7న మరణించాడు. ఆదివారం జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ భరత్ కుటుంబ సభ్యులను పరామర్శించి 2000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం గోవిందు నాయక్ మాట్లాడుతూ కన్న కొడుకు అకాల మరణంతో శోక సంద్రంలో ఉన్న తల్లిదండ్రులను, తోబుట్టువులను కలిసి ఓదార్చి అధైర్య పడవద్దు అండగా నిలిచి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం భరత్ కుటుంబ సభ్యులకు మండల అధ్యక్షులు,నాయకులతో కలిసి గ్రంధాలయ చైర్మన్ ఆర్థిక సహాయం అందజేశారు. మండల,గ్రామ పార్టీ తర పున క్వింటాల్ బియ్యం ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సాయి కుమార్,ప్రధాన కార్యదర్శి నరసింహ నాయక్,సర్పంచ్ వాగ,ఉప సర్పంచ్ వెంకటేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు జడల కొమురయ్య,ఉప అధ్యక్షులు సల్లురి రామకష్ణ,కల్తి నారాయణ,బోదబోయిన ముత్తయ్య, రమేష్, ఊకే రామారావు,గందార్ల సమ్మక్క రామకష్ణ, మోహన్, సతీష్, దుర్గం సత్యం, జాడి సత్యం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సునీల్ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలం దామెర కుంట గ్రామంలో పాము కాటుకు గురైన మాజీ ఉప సర్పంచ్ మొగిలి లచ్చయ్యను, లక్ష్మిపురం గ్రామంలో ప్రమాదం లో గాయపడిన షేక్ సత్తాబీ, గూడూరు గ్రామంలో కాల్వల వెంకటయ్యని బీజేపీ రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ పరామర్శించారు. మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు పూసల రాజేంద్ర ప్రసాద్, తోడే శ్రీనివాస రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉప అధ్యక్షులు గొనె రాజి రెడ్డి, బాసాని రామస్వామి, పర్వతాలు, రహూఫ్ ,తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా పరామర్శ

నవతెలంగాణ - ములుగు

మతురాలి కుటుంబాన్ని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సోమవారం పరామర్శించారు. వెంకటాపూర్ మండలం అడవిరంగాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ రచయిత సంద బాబు తల్లి సంద సత్తెమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా సోమవారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆమె మరణం బాధాకరమని, మతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు, తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ, భూపాలపల్లి, ములుగు

7

మంగళవారం 16 మే 2023





ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను తరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవెన్యూ వై వి గణేష్ లతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ప్రజావాణి కార్యక్రమంలో భూమి సమస్యలపై 7, పెన్షన్లు మంజూరుకు 2 , రాగ ఇతర సమస్యలపై 6 , మొత్తం 15 దరఖాస్తులు స్వీకరించారు. కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు.వివిధ శాఖలకు చెందిన సంబంధితశాఖ అధికారులకు సిఫారసు చేశారు. వెంకటాపురం, కన్నాయిగూడెం మండలంలో రోడ్డు నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. ఇంటర్మీడియట్ బోర్డ్ కోఆర్డినేటర్ ప్రత్యేక దష్టి సారించి పదవ తరగతి పూర్తయిన విద్యార్థుల సంఖ్య సేకరించి వివరించాలని ఆదేశించారు. ఇటీవల ఇంటర్మీడియట్ పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించినందుకు ఇంటర్మీడియట్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లను, విద్య శాఖ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటాపూర్ మండలంలోని ఎదిర రోడ్డు పనులు పెండింగ్లో లేకుండా చూడాలన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే వైద్యారోగ్య క్యాంపులు నిర్వహించాలని సూచించారు , ప్రత్యేకంగా క్యాన్సర్ వైద్య పరీక్షలు ఈనెల 18న వెంకటాపురం ఏటూరునా గారంలో ప్రతిమ ఆస్పటల్ వారిచే నిర్వహించనునట్లు తెలిపారు. వివిధ శాఖలో పనులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయ్ జనరేషన్ ప్రోగ్రామ్ పథకం కింద రామప్ప చుట్టుపక్కల గ్రామాల యువతకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయాలని పరిశ్రమల శాఖ అధికారిని ఆదేశించారు.అయా మండలాల్లో మంజూరైన అభివద్ధి పనుల పెండింగ్లో లేకుండా తగు చర్యలు తీసు కొనుటకు మండల ప్రత్యేక అధికారులు దష్టి సారించాలని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఎంప్లాయిస్ జనరేషన్ ప్రోగ్రామ్ పథకం కింద ప్రత్యేక చొరవతో మల్లూరు బుసపూర్ మేడారం నార్లాపూర్ గ్రామాలలో యువతకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని అన్నారు. రామప్పలో మంజూరైన పనులు వాటి వివరాలు తెలపాలన్నారు. పాలంపేట గ్రామంలో అంగన్వాడి సెంటర్ గ్రామపం చాయతీ బిల్డింగ్ ప్రతిపాదనలు పంపించాలన్నారు. జిల్లా సంక్షేమ ఉద్యోగుల డైలీ రిపోర్టు హాజరు తప్పనిసరి నమోదు చేసుకోవాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు సక్రమంగా ఉండాలన్నారు. అందుకు మండల ప్రత్యేక అధికారులు ప్రతి మండలంలో చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి శాఖ అధికారులు పనితీరు పై సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగాన్ని మండల ప్రత్యేక అధికారులను అభినందించారు. అభివద్ధి కార్యకలాపాలు సజావుగా సాగేలా ప్రణాళికలు రూపొందించుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. నీటిపారుదలశాఖకు సంబంధించిన నీళ్ల ట్యాంకులు ఏవైనా మరమ్మతులు ఉన్నట్లయితే వాటి వివరాలు తెలపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడి ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ప్రతి హెూటల్లో ఆహార తనిఖీ మేడారం ఏటూర్ నాగారం వాజేడు మండలాల్లో తప్పకుండా చేయాలని వారు చిప్స్ ప్యాకెట్లు కిరాణం షాపుల్లో ఉన్న వస్తువులు ఎక్స్పైరిడేట్లు చూడాలన్నారు.ప్రతి మండల ప్రత్యేక అధికారులు వీటిపై దష్టి సారించాలన్నారు. టెక్నికల్ టీం తో కలిసి ఈ ఈ ఆర్డబ్ల్యూ ఎస్ ద్వారా చిట్టెం పనులు పూర్తి చేయాలి అన్నారు.ఏజెన్సీ గ్రామాల్లో గుడుంబా అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు కషి చేయాలన్నారు. గుడుంబా తయారీదారులపై బైండోవర్ కేసులు పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా సీఎం కప్ సంబంధించిన టీ షర్టు ఆవిష్కరించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ కే రమాదేవి, జెడ్పి సీఈవో ప్రసన్న రాణి, డిపిఓ వెంకయ్య, ఆర్ అండ్ బి ఈ వెంకటేష్ పి ఆర్ ఇ జగదీష్ ఇరిగేషన్ అధికారుల , సిపిఓ ప్రకాష్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్, డివైఎస్ఓ వెంకటరమణ చారి, డివిహెచ్ఓ విజయ భాస్కర్, డిసిఓ సర్దార్ సింగ్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, డిడబ్ల్యూఓ ప్రేమలత, డీసిఎస్ఓ అరవింద్ కుమార్ రెడ్డి,జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా ఇంటర్మీడియట్ మోడల్ అధికారి వెంకటేశ్వర్లు, పరిశ్రమల అధికారి శ్రీనివాస్, డిఎం రాములు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లాకు ప్రత్యేక క్లూస్ టీం ఏర్పాటు

జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లాకు ప్రత్యేక క్లూస్ టీం ఏర్పాటు, కేసులలో కన్విక్షన్ రేట్ (నేర నిరూపణ) పెంచే దిశగా నూతన క్లూస్ టీం ఏర్పాటు పనిచేస్తుందని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం సోమవారం తెలిపారు.ములుగు జిల్లా ఏర్పాటు అనంతరం పోలీసు శాఖలోని అన్ని విభాగాలను బలోపేతం చేసే దిశగా అధికారులు అడుగులు వేస్తూనే ఉన్నారు. అదే దిశలో ప్రస్తుత ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్న గౌష్ ఆలం, ఏఎస్పి గా ఓఎస్డి గా పనిచేసిన అనుభవం ములుగు జిల్లా శాంతి భద్రతల పర్యవేక్షణ నేర నిర్ధారణ నేర నిరూపణ వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండడం ములుగు జిల్లా పోలీస్ శాఖ ను బలోపేతం చేయడంలో ప్రత్యేక అంశంగా చెప్పవచ్చు. ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మూడు నెలలలోనే అన్ని విభాగాలను దఢపరుస్తూ ముందు చూపుతో పరిపాలనను కొనసాగిస్తున్నారు. అదే దిశగా నేరస్తులు తప్పించుకోకుండా సరైన ఆధారాలతో కోర్టు ముందు హాజరు పరిచినట్లయితే తప్పనిసరిగా శిక్ష విధించబడే అవకాశం ఉన్నందున ఆధారాల సేకరణలో ఒక ప్రత్యేక టీంను జిల్లా ఎస్పి గౌష్ ఆలం ఎన్నిక చేసి నేరం జరిగిన ప్రదేశంలో ఆధారాల పరిరక్షణ,అభివద్ధి, ఛాన్స్ ప్రింట్ల సేకరణపై శిక్షణ ఇప్పించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం ఈ ప్రత్యేక విభాగానికి అధికారిగా ఫింగర్ ప్రింట్స్ ఎస్సై రాజ్ కుమార్ (భూపాలపల్లి, ములుగు)లకు వ్యవహరిస్తారన్నారు.

ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని కుందనపల్లి గ్రామంలో భూలక్ష్మి, మా లక్ష్మి, బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం మూడు రోజుల క్రితం ప్రారంభమై సోమవారం విజయ వంతంగా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ దేవతలను దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర 25 వేల రూపాయలను కార్యక్రమ నిర్వహకులకు విరాళంగా ఇచ్చారు. అనం తరం గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో, పాడ పంటలతో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో ఉండి ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా ఎల్లప్పుడు ఇలానే అందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, స్థానిక సర్పంచ్ పొన్నం కోమల చంద్రయ్య, ఎంపిటిసి సభ్యుడు పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు, పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని పలుగుల గ్రామానికి చెందిన పసుల ఎర్రయ్య(55) సోమవారం ఇసుక లారీ ఢీకొని చనిపోయాడు. దీంతో అతని కుటుంబానికి రూ.50 లక్షలు ఇవ్వాలని గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. కాగా మృతుడి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ధర్నా చేపట్టారు. ఇసుక క్వారీ యజమానులు టీఎస్ఎంఎస్ అధికారులు బాధిత కుటుంబానికి ఇసుక క్వారీ యజమానులు ఐదు లక్షలు, టిఎస్ ఎండిసి డిపార్ట్మెంట్ 5 లక్షలు మొత్తం రూ.10 లక్షలు ఇస్తామని కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకులతో హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో అన్నారం ఎంపీటీసీ దుర్గయ్య పలుకుల సర్పంచ్ లక్ష్మయ్య, ఉప సర్పంచ్ వెంకటేష్, బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-మహదేవపూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కిష్టారావుపేట్ గ్రామంలో సోమవారం ఉదయం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మావోయిస్టులు సమాచారం మేరకు గ్రామంలో సోదాలు చేసి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడారు. అభివద్ధి నిరోధకులైన మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామంలో మత్తు పదార్థాలైన గంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయించవద్దని అన్నారు. నిబంధనలు అతిక్రమించి విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీస్, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్ అమలు చేస్తాం

అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు క్రాంతి

నవతెలంగాణ-ఆత్మకూర్

రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యూత్ డిక్లరేషన్ అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ పరకాల అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు గుండాల క్రాంతి పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సరూర్ నగర్ లో నిర్వహించిన యువ సంఘర్షణ సభలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ను పకడ్బందీగా అమలు పరుస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు నెలకు రూ.25 వేలు అందజేస్తామన్నారు. ప్రైవేట్ సంస్థల్లో 75శాతం స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సూచించారు.ఒక్క సంవత్సరంలోనే 2లక్షల ఉద్యోగాలను కల్పిస్తామన్నారు. నెలకు రూ.4వేల చొప్పున నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భతి ఇస్తామని హామీనిచ్చారన్నారు. యువతకు రూ.10లక్షల వడ్డీ లేని రుణ సదుపాయాన్ని కల్పిస్తామని చెప్పారని గుర్తు చేశారు. తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం జాగీరుగా భావిస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 30లక్షల మంది నిరుద్యోగులున్నారు 3016 నిరుద్యోగ భతి ఇస్తామని మోసం చేశారు. ఉద్యోగాలు భర్తీ చేయలేదు కానీ టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ చేశారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని బాధ్యతను గుర్తు చేశారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వంలో యూత్ డిక్లరేషన్ అమలు చేసి యువతను అభివద్ధి పథంలో నడిపిస్తామన్నారు.



ఎమ్మెల్యే గండ్ర ఆశీర్వచనాలు

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని మందలోరి పల్లి గ్రామ సర్పంచ్ కట్కూరి నరసింహారెడ్డి కుమారుడు నిరంజన్ రెడ్డి రమాదేవి వివాహం ఆదివారం జరిగింది. కాగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, సర్పంచులు పొలాల సరోత్తమ్ రెడ్డి , నందికొండ శోభారాణి మహిపాల్ రెడ్డి, బిల్లా కంటి ఉమేందర్రావు, పండుగ శ్రీనివాస్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, నామని రాజేందర్, ఉడ్డ మారి మహేష్, అడగాని లతా రామారావు, కొలిపాక రాజయ్య, ఎంపీటీసీ సభ్యులు పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, పెరుమాండ్ల చంద్రకళ మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆశీర్వాదం

నవతెలంగాణ-మహదేవపూర్

బీఆర్ఎస్ మహదేవపూర్ మండల పరిధి కాళేశ్వరం గ్రామ అధ్యక్షులు నాగునూరి రమేష్ గౌడ్ ఆహ్వానం మేరకు జెడ్పీ చైర్మన్లు పుట్ట మధుకర్, జక్కు శ్రీ హర్షిని రాకేష్ ఆదేశాల మేరకు వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు శ్రీపతి బాపు, వెన్నపురెడ్డి వసంత మోహన్‌రెడ్డి, కాటరాం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత మనోహర్, మాఆర్ఎస్ నాయకులు మోహన్ రెడ్డి, చిలం లక్ష్మణ్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

మండల కేంద్రంలో కల్లేపల్లి మహేష్ సుస్మిత వివాహం ఆదివారం రాత్రి జరిగింది. బీఆర్ఎస్ మంథని నియోజక వర్గం ఇంఛార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సర్పంచ్ శ్రీపతి బాపు, మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, కాటరాం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్, మంథని నియోజక వర్గ మహిళ ఇంఛార్జి కేదారీ గీత బాయి, సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మహదేవ పూర్ మండలం బెగ్లూర్ గ్రామ అధ్యక్షులు సంతోష్ కుమార్తె కర్ణ వేదన కార్యక్రమం ఆదివారం జరిగింది. పార్టీ మండల అధ్యక్షులు కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీపతి బాపు, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత మనోహర్ దంపతులు, ఎంపీటీసీ చల్ల పద్మ ఓదెల్, పార్టీ నియోజక వర్గ మహిళ ఇంఛార్జి కేదారీ గీత, నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

చల్లా ఆశీర్వాదం

మహదేవ పూర్ మండల పరిధి ఎడపల్లి గ్రామానికి చెందిన మోతే దుర్గమ్మ రాజయ్య ఆహ్వానం మేరకు వారి కుమార్తె వివాహానికి పిఏసిఎస్ చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి హాజరయ్యారు. వధూవరులు మమత మధుకర్ ను ఆశీర్వదించారు. అనంతరం సూరారం గ్రామానికి చెందిన తుటిచెర్ల లక్ష్మి లక్ష్మయ్య ఆహ్వానం మేరకు హాజరై వధూవరులు రవళి రాజును ఆశీర్వదించారు. సూరారం సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు వెయునూరి జక్కయ్య ,తుటిచెర్ల దుర్గయ్య,మోతే సాంబయ్య పాల్గొన్నారు



ప్రముఖుల ఆశీర్వాదం

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని ఊరట్టం కాలనీలో చర్ప అఖిల్-శరణ్య ల వివాహానికి సోమవారం ములుగు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి దంపతులు, ప్రభుత్వ విప్పు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, స్థానిక ఎంపీపీ గొంది వాణిశ్రీ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లయ్య మేడారం సర్పంచ్ చిడం బాబు రావు, బీరెల్లి సర్పంచ్ జాజ చంద్రం, మాజీ మండల అధ్యక్షులు నూశెట్టి రమేష్, పూర్ణ చందర్, టిఆర్ఎస్ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ

హాజరైన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం లోని జంగాలపల్లి శివారు గ్రామం రాంనగర్‌లో అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే సీతక్క సోమవారం హాజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం గుడి అభివద్ధికి విరాళం సీతక్క అందించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి,ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి తదితరులు పాల్గొన్నారు.



గోదావరి హారతి యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవపూర్

గోదావరి హారతి యాత్ర జూలై 3న స్కందకుర్తి నుండి 8వ తేదీన భద్రాచలంతో ముగియనుంది. జూలై 6వ తేదీన కాళేశ్వరం రానున్న దృష్ట్యా మహదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం పోస్టర్ విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణలో గోదావరి హారతి కార్యక్రమం 2012లో బిజెపి జాతీయ నాయకులు మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జీ పి మురళీధర్ రావు నేతృత్వంలో దర్మాపురిలో ప్రారంభించారు. ఇప్పటి వరకు గోదావరి తీర ప్రాంతాల్లో బాసర నుండి భద్రాచలం వరకు 28 స్థలాల్లో కార్తీక మాస లో దిగ్విజయంగా కొనసాగుతుందని నిజామాబాద్ జిల్లా లోని స్కందకుర్తిలో వ్యవస్థాపకులు డాక్టర్ హేడ్గేవార్ పూర్వీకుల గ్రామంలో యజ్ఞంతో ప్రారంభం చేస్తారన్నారు. 3వతేదీన బాసర దర్మాపురి కోటిలింగాల మీదుగా 6వతేదీన సాయంత్రం కాళేశ్వరం చేరుకుంటుందని అన్నారు. అదే రోజు గోదావరి తీరంలో మహా హారతి కార్యక్రమం ఉంటుంది అని అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోదావరి హారతి రాష్ట్ర కమిటీ సభ్యులు పి సునీల్ రావు జిల్లా సమితి సభ్యులు ఆకుల శ్రీధర్, కిషన్, మధు, రాజు,సాయి చలపతి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్‌ను తాసిల్దార్ ప్రారంభం

నవతెలంగాణ మహదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఆధార్ సెంటర్‌ను తాసిల్దార్ పి మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోనిప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బ ఆధార్ సెంటర్‌ను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రఘు, సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ సేవలు అభినందనీయం

బీరెల్లి సర్పంచ్ జాజ చంద్రం

నవతెలంగాణ -తాడ్వాయి

శ్రీరామ కష్ణ సేవా ట్రస్ట్ సేవలు అభినందనీయం అని బీరెల్లి సర్పంచ్ జాజ చంద్రం అన్నారు. సోమవారం మండలంలోని బీరెల్లి గ్రామంలో ఇటీవల నాలుగు నెలల క్రితం గుండెపోటు(హార్ట్ స్ట్రోక్)తో మృతిచెందిన మంతెన రాము కుటుంబాన్ని సోమవారం పరామర్శించి, శ్రీరామకష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిషా నాగ రమేష్, బీరెల్లి సర్పంచ్ జాజ చంద్రం చేతుల మీదుగా 4వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాజ చంద్రం మాట్లాడుతూ కష్ట సమయంలో ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండగా నిలిచేలా శ్రీ రామకష్ణ సేవ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ట్రస్ట్ చైర్మన్ నాగ రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ఆపద సమయంలో శ్రీరామకష్ణ సేవా ట్రస్ట్ అండగా ఉంటుందని, అదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు నూశెట్టి రమేష్, రాము, వార్డు మెంబర్లు శ్రీను, బెజ్జూరి వెంకన్న, యూత్ అధ్యక్షుడు గుమ్మల వీరస్వామి, సభ్యులు బాడిషా నవీన్, ఆదినారాయణ, బోడ ప్రవీణ్, జానపట్ల జయరాజు తదితరులు పాల్గొన్నారు.